Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం, అక్టోబర్ 27, 2024 | సంపుటి - 20 | సంచిక 31 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

## గుస్సాడీ గురువు కనకరాజు మృతి

**ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, సిఎం రేవంత్**

హైదరాబాద్ : గుస్సాడీ నృత్యాన్ని విస్తృత పరిచిన 94ఏళ్ల పద్మశ్రీ కనకరాజు కన్నుమూశారు. అనారోగ్యంతో బాధ పడుతూ తుది శ్వాస విడిచారు. గిరిజన బిడ్డల సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడీ నృత్యంతో కనకరాజు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. మిగతా 2లో

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

## అన్ని కేసులపైనా విచారణ సాగుతున్నాయి
## అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తి లేదు

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది**

**త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం**

**మీడియాతో ఇష్టాగోష్టిలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**



న్యూఢిల్లీ : కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమీషన్ల కోసం కాళేశ్వరం కటారని.. ప్రజాధనం దుర్వి నియోగం చేశారని విమర్శి ంచారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. 2లో

## ఆందోళనలతో మిన్నంటుతున్న బెటాలియన్లు

### తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు

**నిన్న భార్యలు, ఇవాళ ఏకంగా పోలీసులు**

**వరంగల్ జిల్లా మామునూరులో రోడ్డెక్కిన ఖాకీలు**

**నల్లగొండ జిల్లా అన్నెపర్తిలోనూ పోలీసుల ఆందోళన**

**ఇబ్రహీంపట్నం, మంచిర్యాలలో ఫ్యామిలీల ధర్నా**

**వరుస నిరసనలతో పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి**



హైదరాబాద్: రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలంటూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలు రక్షించాల్సిన పోలీసులే ఏకంగా రోడెక్కుతున్నారు. వరంగల్ జిల్లా మమూనూరు క్యాంపులో మొదలైన ఆందోళన సెక్రటేరియట్ చేరింది. క్రమంగా రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లకు పాకుతోంది. అయితే ఇవాళ మామునూరు బెటాలియన్ ఆవరణలో ఏకంగా యూనిఫాం ధరించిన పోలీసులే నిరసనకు దిగారు. 2లో

## మూసీ బ్యూటిఫికేషన్ కల

**డబ్బుల కోసమే రేవంత్ యత్నం**

**మరోమారు ఈటెల విమర్శలు**



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మూసీ బ్యూటిఫికేషన్ చేస్తాననేది కేవలం డబ్బు సంచులు నింపుకోవడానికేనని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. 2లో

## అవగాహన లేమితో క్యాన్సర్ మరణాలు

**మహిళల్లో బ్రెస్ట్క్యాన్సర్‌తో మహిళల మృత్యువాత**

**తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు నమోదు**

**బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ వాక్ లో మంత్రి దామోదర** 2లో

హైదరాబాద్ : క్యాన్సర్ గురించి అవగాహన లేకపోవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రాణ నష్టాన్ని నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## పోలీసుల ఆందోళనల వెనక కుట్రలు

### పోలీస్ ఉన్నతాధికారుల అనుమానం
### ఆందోళనలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
### రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రకటన విడుదల



హైదరాబాద్ : తెలంగాణ పోలీస్ బెటాలియన్లలో పనిచేసే కానిస్టేబుల్స్ చేస్తున్న ఆందోళనల పైన పోలీస్ శాఖ గుర్రుగా ఉంది. విధులను బహిష్కరించటం, రోడ్ల పైకి వచ్చి ఖాకీలే ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనగా పోలీస్ శాఖ భావిస్తోంది. ఈ పరిణామాన్ని ఏమాత్రం లైట్ తీసుకోకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు శాఖలో పని చేస్తూ జన జీవనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తున్న పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైనట్లు సమాచారం. పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్‌కు సెలవుల విషయంలో పాత పద్ధతిని అనుసరిస్తామని ఇప్పటికే చెప్పినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేస్తున్నారని పోలీస్ శాఖ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై తీవ్రమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా నిరసనలకు మిగతా 2లో

## కొడంగల్ నుంచే రేవంత్ పతనం

**కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక**

**తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్**



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడం గల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగు బాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడం గల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. మిగతా 2లో

## యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

**నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ**

**ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మెగా**

**కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 200 కోట్లు కేటాయింపు** 2లో

హైదరాబాద్ : యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల

## సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు



### ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
### మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
### ఉద్యోగులకు రెండు డిఎల చెల్లింపు
### పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

హైదరాబాద్ : ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్శిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా మిగతా 2లో

రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బిఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శు భవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్షి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టామని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఅర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## గుస్సాడీ గురువు కనకరాజు మృతి

ఆయన సొంతూరు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామం. ఆయన గత కొంత కాలంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అనేక ఆసుపత్రుల్లో చూపించిన ప్రయోజనం లేకపోయింది. గుస్సాడీ నృత్యాన్ని కాపాడుతూ వచ్చిన వ్యక్తిగా పేరు ఉన్న కనకరాజుకు కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించింది. అప్పటి రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును నవంబర్ 9న అందుకున్నారు. వందల మంది యువకులు ఆయన వద్ద గుస్సాడీ నృత్యం నేర్చుకొని శిష్యులుగా మారారు. గిరిజన బిడ్డలకు ఎంతో ఇష్టమైన గుస్సాడీ నృత్యానికి వన్నె తేవడమే కాకుండా పద్మశ్రీ అందుకొని తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచిన కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు చేస్తామని ప్రకటించారు. గుస్సాడీ కళాకారుడు కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారిక లాంఛనాలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. కనకరాజు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. గుస్సాడీ నృత్యం కోసం ఆయన చేసిన సేవలు మరవలేనివన్నారు. కనకరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పోలీసుల ఆందోళనల వెనక కుట్రలు

దిగిన కొంతమందిని పోలీస్ శాఖ ఇప్పటికే గుర్తించింది. కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వం అంటే గిట్టని కొన్ని రాజకీయ శక్తుల హస్తముందని పోలీస్ శాఖ అనుమానిస్తోంది. ఈ క్రమంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ తీవ్రంగా స్పందించారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.

## సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దండుపాళ్యం బ్యాచ్‌లా బిఆర్ఎస్ సోషల్ మీడియా

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం

హైదరాబాద్ : బిఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టనని హెచ్చరించారు. తాను కలెక్టర్‌ను తిట్టినట్టు వీడియో క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ట్రోల్ చేసేవాళ్లు దొరికితే బట్టలూడదీసి కొడతాననని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులపై జగ్గారెడ్డి విరుచుకు పడ్డారు. వారిద్దరికీ మతిభ్రమించిందని దుయ్యబట్టారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అధికారం లేక కెటిఆర్, హరీశ్ రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. ఇక, మహిళా కలెక్టర్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదని, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ బహిరంగంగానే చెప్పారు. కలెక్టర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై జగ్గారెడ్డి మరోసారి స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత కలెక్టర్‌ను ఉద్దేశించి కాదని.. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లపై వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్‌లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. వాళ్ళని తిట్టాను.. తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో... ఇప్పుడు కాదు‘ అంటూ వివరణ ఇచ్చారు. అలాగే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందంటూ విరుచుకుపడ్డారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారన్నారు. అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదని... దమ్మంటే ధైర్యంగా ముందుకు రావాలన్నారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టిలిప్పి కొడతా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లచ్చా. చిట్టి నాయుడు కాదు... రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు కోపం వస్తే ఇలాగే ఉంటుందని అన్నారు.

## ఆందోళనలతో మిన్నంటుతున్న బెటాలియన్లు

టీజీఎస్పీ వద్దు ఏక్ పోలీస్ ముద్దు, టీజీఎస్పీకో హఠావో.. ఏక్ పోలీస్ బనావో అంటూ నినాదాలు చేశారు. అటు నల్లగొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కానిస్టేబుళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ రూరల్ ఎస్సై సైదాబాబును సస్పెండ్ చేయాలని నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా నోటికి వచ్చినట్టు మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే సైదా బాబుని సస్పెండ్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అయితే బందోబస్తు విధుల్లో ఉన్న సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో.. బెటాలియన్ అధికారులు అతడిని అక్కడిని నుంచి పంపించేశారు. ఏకంగా యూనిఫాంలో ఉన్న పోలీసులే ఆందోళనకు దిగడం హాట్ టాపిక్ గా మారింది. ఈ పరిణామం రాష్ట్ర పోలీసుశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. చాలా కాలంగా ఈ విధానం అమల్లోనే ఉన్నా.. ఇప్పుడే పోలీసులు ఎందుకు ఆందోళన చేస్తున్నారనే చర్చ మొదలైంది. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ల వద్ద ఇవాళ కూడా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ... వ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు ఆందోళన చేశాయి. అటు మంచిర్యాల జిల్లా గుడిపేట్ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జిపై ఆందోళనకు దిగాయి. బ్రిటీష్ కాలం నాటి మాన్యువల్ ఇప్పటికీ నడుస్తోందని, దానిని రద్దు చేయాలని, తమిళనాడు లాంటి సంస్కరణలు తీసుకు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీసు బెటాలియన్లు 13 ఉన్నాయి. ఒక్కో బెటాలియన్ లో సగటున 1,500 మంది విధులు నిర్వర్తిస్తారు. ఇందులో 200 మంది జిల్లా కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తారు. మిగతా 1300 మంది బెటాలియన్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో రొటేషన్ గా మూడు నెలల పాటు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. వీళ్లు ఇలా అన్ని పోలీస్ స్టేషన్లకు రొటేట్ అవుతూ ఉంటారు. అంటే ఒక్కో కానిస్టేబుల్ ఏడాదిలో కనీసం మూడు పోలీసు స్టేషన్లకు తిరగాల్సి ఉంటుంది. ఇలా తిరగడం వల్ల తమ భర్తలు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని కానిస్టేబుళ్ల భార్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఒక్క జిల్లాలో మూడు నుంచి ఐదేండ్ల పాటు పనిచేసేలా వెసులు బాటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. మిగతా సివిల్ కానిస్టేబుళ్ల మాదిరిగానే తమకూ సెలవులు, బదిలీలు ఉండే విధానాన్ని తీసుకు రావాలని ఆ కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కొడంగల్ నుంచే రేవంత్ పతనం

బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమిషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తిరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తిరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

## అవగాహన లేమితో క్యాన్సర్ మరణాలు

ఇండియాలో ఏటా 14 నుంచి 15 లక్షల కేసులు నమోదవుతుంటే, తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు నమోదవుతున్నాయన్నారు. ఎమ్ఎన్‌జీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ వాక్ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. నాన్ కమ్యునికేబుల్ డిసీజ్‌లు అన్నింటిలోకెల్లా క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమన్నారు. క్రమశిక్షణ లేని జీవన విధానం సహా అనేక కారణాలు ఈ వ్యాధి ప్రబలడానికి కారణమవుతున్నాయన్నారు. మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని.. మొత్తం ఉమెన్ క్యాన్సర్ బ్ధ్గ÷న్‌లో 14 శాతం బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధిత కేసులే ఉంటున్నాయని డాక్టర్లు చెబుతున్నారని.. దీనిపై అవగాహన కల్పించి, స్క్రీనింగ్ చేస్తే ఎర్లీ స్టేజ్‌లో రోగ నిర్ధారణ చేయొచ్చని చెప్పారు. తద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నయం అయ్యేలా ట్రీట్‌మెంట్ అందించవచ్చన్నారు. ప్రతి మహిళా స్క్రీనింగ్ చేయించుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్, ట్రీట్‌మెంట్ అందిస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో మొబైల్ ల్యాబ్స్ ద్వారా ఉచితంగా స్క్రీనింగ్ చేయిస్తామన్నారు. 6 క్యాన్సర్ రీజినల్ సెంటర్స్ ఏర్పాటు చేయబోతున్నా మని.. ఈ సెంటర్లలో డాక్టర్లు, పూర్తి స్థాయిలో ఎక్విప్‌మెంట్ తీసుకొస్తామన్నారు. ఈ సెంటర్లు అన్నింటికీ ఎంఎన్‌జే హాస్పిటల్ హబ్‌గా ఉంటుందని వెల్లడించారు. క్యాన్సర్ ట్రీట్‌మెంట్ ఒక్కరోజులోనో, ఒక్క వారంలోనో అయ్యేది కాదని.. నెలలు, సంవత్సరాల తరబడి సాగుతుందన్నారు. పేషెంట్లకు ఫిజికల్, మెంటల్,÷నాన్షియల్ సపోర్ట్ చాలా అవసరమని.. దానికోసమే పాలియేటివ్ రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. డయాబెటీస్ క్లినిక్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. క్యాన్సర్ వాక్ అనంతరం క్యాన్సర్ హాస్పిటల్‌లో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏమ్ఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో స్వయంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో పాథలాజి ల్యాబ్స్, పెట్ స్కాన్, సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, మెమ్మో గ్రామ్, పేషంట్ కేర్ పార్ట్స్, బోన్ స్కాన్, అల్టా సౌండ్ విభాగాలతో పాటు పాలియేటివ్ కేర్ యూనిట్లను పరిశీలించారు. వాటి వినియోగంపై ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులును అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోజుకి ఎంత మంది క్యాన్సర్ రోగులు ఆస్పత్రికి వస్తున్నారు. వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు అనే విషయాన్ని డాక్టర్లు నర్సింగ్ సిబ్బందితో పాటు ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు వచ్చిన రోగుల బాగోగులను, సమస్యలను కూడా మంత్రి దామోదర రాజనర్సింహ అడిగి తెలుసుకున్నారు.

## మూసీ బ్యూటిఫికేషన్ కల్ల

ఇప్పటివరకు నిర్మించిన మురుగు శుద్ధి కేంద్రాలు(ఎస్టీపీ)లను ప్రారంభించే తెలివి సీఎంకు లేదని దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని టీకేఆర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి పరిశీలించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ఈటల.. ప్రజల దృష్టి మళ్లించేందుకే హైడ్రా, మూసీ పేరుతో కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. పేదలకు అన్యాయం చేసి పెట్టుబడిదారులకు వత్తాసు పలకడం సీఎం రేవంత్ రెడ్డికే చెల్లిందని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిజస్వరూపం తెలిసేందుకు ఆరేళ్లు పడితే.., రేవంత్ దుర్బుద్ధి ఆరు నెలల్లోనే బయట పడిందన్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పాలనకు మంచి రోజులు ముగిశాయన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీలో విషపదార్థాలు, రసాయనాలు చేరకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది. సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మేఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్–ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ఐఏఎస్ అమేయకుమార్ లీలలు

### ఇడి ముందుకు శంకర్‌హిల్స్ బాధితులు

హైదరాబాద్ : సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఎ÷–లాట్లను ఎకరాల్లోకి మార్చి అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేశారని, రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించారని వాపోయారు. 40 ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్నా.. పోలీసు బలగాలతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. సర్వే నెంబరు 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి ఉంది. శంకర్‌హిల్స్‌లో సుమారు 3,300 మంది ఎ÷–లాట్ ఓనర్స్ ఉన్నారు. నిందితులు దాదాపు రూ.30వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారు. మాకు జరిగిన అన్యాయంపై ఈడీకి ఫిర్యాదు చేశాం. ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పెద్దల పాత్రపై దర్యాప్తు జరపాలి‘ అని బాధితులు ఈడీ అధికారులను కోరారు.

## అర్హులైన నిరుపేద కుటుంబాలకు

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలి

### - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్

**కరీంనగర్ టౌన్, అక్టోబర్26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పట్టణంలో రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లను కట్టించి గత ప్రభుత్వం నిరుపేదలకు ఇవ్వకుండా నిరుపేదలను ఇబ్బందులకు గురి చేసిందని ప్రజా పాలన ప్రజల కోసం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లను ఇదివరకే కట్టించిన గత ప్రభుత్వంలో ఉన్నవి కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లను స్వాధీనం పరచుకొని కరీంనగర్ నియోజకవర్గంలో అసలైన నిరుపేదలకు ఇవ్వాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు నియోజకవర్గంలో చింతకుంట గ్రామంలో ఆరెపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్లను కట్టించిన అలాగే వదిలి పెట్టారని అవి కూలడానికి ఉన్నాయని వెంటనే ప్రభుత్వం స్వాధీనం పరచుకొని నిరుపేదలకు ఇచ్చినట్లయితే నిరుపేద కుటుంబ సభ్యులు దాంట్లో ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తారని. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని. నిరుపేద కుటుంబ సభ్యులు సంతోష పడతారని వెంటనే ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లను అసలైన నిరుపేదలను గుర్తించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వెంటనే ప్రభుత్వం అధికారులతో విచారణ చేయించి అసలైన నిరుపేదలకు నియోజకవర్గంలో ఉన్నటువంటి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్. పార్టీ




మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, రాధిక, స్వాతి, రాంరెడ్డి, కనుకయ్య, కోమురయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి విచారణను తిరిగి చేపట్టాలి

### - గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఏసీబీ విచారణ అటకెక్కిందని, తిరిగి కొనసాగించాలని గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గత నెల సీఎం రేవంత్ రెడ్డికి గొర్రెల కాపరి వేల్పుల కుమార్ యాదవ్ ఎన్సీడీసీలో జరిగినటువంటి అవినీతిపై విచారణ చేపట్టాలని ప్రజాదర్బార్ లో లేఖ ద్వారా పిర్యాదు చేసినట్లు తెలిపారు. దానికి ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించ పశు సంవర్ధక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆరోపణలకు సంబంధించిన నివేదికను సమర్పించి ఆధారాలను ఇవ్వాల్సిందిగా కోరారని గుర్తు చేశారు. నివేదిక సమర్పణలో సహకారంగా ఉంటూ గొర్రెల కాపరులు, యాదవులకు, కురుమలకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు అందే క్రమంలో అవినీతికి పాల్పడుతున్న దళారులను ఎండగట్టడం కోసమే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని, అలాంటి వారికి శిక్ష పడేదాకా పోరాడుతామని పేర్కొన్నారు. గతంలో ఎన్సీడీసీలో జరిగిన అవకతవకలు, అవినీతికి సంబంధించి 2017 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఏసీబీకి నివేదిస్తూ విచారణ చేపట్టాలని కోరడం జరిగిందని, అప్పటి నుండి ఇప్పటి వరకు అట్టి లేఖపై ఎలాంటి విచారణ, చర్యలు జరగలేదని, వెంటనే చర్యలు చేపడుతూ దోషులకు శిక్ష పడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్




సలేంద్ర రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల్ నర్సయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువత రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమార్ యాదవ్, నాయకులు పర్శ సమ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలిని చేరదీసిన సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి



**భూపాలపల్లి, (ది క్రైమ్ న్యూస్):** అక్టోబర్ 26. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం, గిద్ద ముత్తారం గ్రామంలో నీ బస్సు షెల్టర్ లో గత పది రోజుల నుండి ఒక వృద్ధ మహిళ ఉంటుందని ఆ గ్రామానికి చెందిన బైరి కుమార్, హరీష్ గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు మహిళా హెల్ప్ లైన్ 181 కి ఫోన్ చేయడం జరిగిందని ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి వేల్లి ఎంక్వైరీ చేయగా వృద్ధ మహిళ మతిస్థిమితం కోల్పోయి ఉందని గమనించిన మేము భూపాలపల్లి జిల్లా సఖి సెంటర్ కి వృద్ధ మహిళని తీసుకు వచ్చి బోజనం పెట్టి,తన ఇంటికి పంపించడం కోసం వివరాలు సేకరిస్తూ ఎంక్వైరి చేస్తున్నామని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు. మానవ సేవే మాదవ సేవగా ముందుకు వచ్చి వృద్ధ మహీళకు సహాయం చేయడం కోసం మహిళా హెల్ప్ లైన్ కి కాల్ చేసి మాకు సమాచారం అందించిన గిద్దముత్తారం చెందిన వ్యక్తులుబైరి కుమార్,హరీష్ లను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో బాధిత మహిళలు తమ సమస్యల పరిష్కారానికి సఖి సెంటర్ ను ఆశ్రయించాలని, వారు రాలేని పక్షంలో మా సఖి నెంబర్ నెంబర్8500009433 కి ఫోన్ చేస్తే మా సిబ్బంది వచ్చి మీమ్మల్ని సఖి సెంటర్ కి తీసుకు వస్తారని, మీ చుట్టుపక్కల ఎవరైనా బాధిత మహిళలు, వృద్ధులు ఉన్నచో వారికి సంబంధించిన సమాచారాన్ని 181 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని ,లేదా మా సఖి సెంటర్ నెంబర్ 8500009433 కి గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నామని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను రహస్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ రెస్క్యూ లో మల్టీ పర్పస్ సుమలత, డ్రైవర్ కుమార్ పాల్గొన్నారు. ఇలాగే సమాజంలోని ప్రతి ఒక్కరు కూడ మన కళ్ళ ముందు జరిగే సమస్యలకి మన వంతు సహాయం చేయవలసిందిగా ప్రజలను కోరారు.

## సభ్యత్వం నమోదు చేపట్టిన బీజేపీ



**మైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ ఏరియా 18వ డివిజన్ లో శనివారం బీజేపీ బూత్ స్థాయి సభ్యత్వ సమావేశం జరిగింది. అనంతరం పార్టీ పట్టణ నాయకులు 18, 19వ డివిజన్ పోతన కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి గొట్టె ముక్కల సురేష్ రెడ్డి, క్యాతం వెంకట రమణ, కాశిపేట శివాజీ, మూకిరి రాజు, శ్రీనివాస్, ఆకుల శశి కుమార్, దేవేందర్, పాషా, లింగం నాయక్, వేణుగోపాల్ రావు, పూర్ణలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్







**కూకట్ పల్లి అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** శ్రీ కీర్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించి, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తూ, ఉచితంగా మందులు కూడా అందిస్తున్న కీర్తి హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాండుగౌడ్, శివరాజ్ గౌడ్, సీ.హెచ్. భాస్కర్, ప్రభాకర్, సదానంద్ గౌడ్, మల్లేష్, మహేష్, రమాదేవి, కుమార్, మదురెడ్డి, అజయ్, శ్రీను, కాలనీ వాసులు, వైద్య సిబ్బంది సురేందర్ రెడ్డి, రమేష్, నిహారిక, అనిల్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టీయూసికి రాజీనామా



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వ్యక్తిగత కారణాలతో ఐఎన్ టీయూసి పార్టీలో పని చేయలేక పోతున్నానని, అందుకే పార్టీకి రాజీనామా చేసినట్లు పెద్దపల్లి మండలం రాగినేడుకు చెందిన నాయకులు పెర్క రాజమల్లు తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో జిల్లా అధ్యక్షుడు దాసుకు తన రాజీనామాను ప్రకటించారు. ఇన్నేళ్లుగా పార్టీ తనకు అందించిన సహకారానికి, పార్టీకి అందించిన సేవలకు రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందుర్తి పాఠశాలలో జిల్లా విద్యాధికారి షూస్ పంపిణీ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్26(ది క్రైమ్ న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తికి జిల్లా విద్యాధికారి శ్రీ సిహెచ్ జనార్ధన్ రావు సందర్శించడం జరిగినది. పాఠశాలలోని విద్యార్థులందరికీ షూస్ సాక్స్, పంపిణీ చేయడం జరిగినది. ప్రతిరోజు విధిగా స్కూల్ యూనిఫామ్‌తో పాటు షూస్ సాక్షలతో పాఠశాలకు రావాలని, అలాగే బాలురకు మంచి కటింగ్ఉండాలని,బాలికలకురెండుజడలతోతప్పనిసరిగాపాఠశాలకు రావాలని సూచించడం జరిగినది .తదుపరి ఏడవ తొమ్మిదవ తరగతి పరీక్ష హాలును సందర్శించడం జరిగినది. తదుపరి పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ ను సందర్శించి సబ్జెక్టు ఉపాధ్యాయులు సైన్స్ ల్యాబ్ లో చేస్తున్న ప్రయోగాల గురించి తెలుసుకోవడం, అలాగే సైన్స్ ల్యాబ్ను సుందరంగా తీర్చిదిద్దడం, ఒక ఆర్డర్ ప్రకారము సమకూర్చి నందులకు ఆనందం వ్యక్తం చేయడం జరిగినది. అలాగే పాఠశాలకు కొన్ని సూచనలు సలహాలను కూడా అందించడం జరిగినది. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ శ్రీమతి మల్లమ్మ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ తిరుపతి మంజుల, ప్రతాపరెడ్డి, ఓదెల్ కుమార్, మాధవి, వీరా, రఘుపతి రెడ్డి, పవన్ కుమార్, సవిత, శ్రీదేవి, మునిందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభను చాటిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల వరంగల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ (బాలికలు) లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన అల్లెంకి మహాలక్ష్మి (9వ), పడాల హాసిని (9వ) మరియు ఎ. లాస్య ప్రియ (8వ) లు పాల్గొని తమ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం చదువు ఒక్కటే కాకుండా ఇలాగే ఆటల్లో కూడా ప్రతిభ చూపిస్తూ ముందు ముందు మరెన్నో పతకాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు తద్వారా మన జిల్లా కు గొప్ప పేరు తీసుకొని రావాలని కోరి, వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రతిభ చూపిన విద్యార్థులను, కృషి చేసిన పి.ఇ.టి. స్రవంతి లను అభినందించారు. విద్యార్థుల లక్ష్య సాధన దిశలో గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

## 45వ డివిజన్లో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసిన కార్పొరేటర్ కొమ్ము వేణు




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం రోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 45వ డివిజన్ ప్రజాల కొరకు తిలక్ నగర్ ట్యాంక్ పక్కన వినాయకుని మండపం దగ్గర డాక్టర్ శ్రీకాంత్ డెంటల్ పరీక్ష శిభిరం ఏర్పాటుచేసి ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులా ముస్తఫా, కొమ్ము వేణు మాట్లాడుతూ డివిజన్లోని ప్రజా ఆరోగ్య శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడతారని అలాగే డాక్టర్ల సూచనల మేరకు ప్రజలు వైద్య పరీక్షలు చేసుకొని వారి సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, డాక్టర్ శ్రీకాంత్ డెంటల్ వారి సిబ్బందికి డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంపాదకీయం

## ఆర్థిక విధానాలను ఎన్‌డి పక్షాలు చర్చించాలి !

గత దశాబ్ద కాలంగా మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. ధరలు పెరగడం, పేదలు చితికి పోవడం అన్నది సమాంతరంగా సాగుతోంది. అయినా కిందిస్థాయిలో ఏం జరుగు తున్నదో తెలుసుకోలేక పోతున్నారు. కనీసం ఇప్పటికైనా ఎన్‌డిఎ పక్షాలు ఆలోచనచేయాలి. ప్రజలపై మోపుతున్నా భారాలను తగ్గించాలి. ధరల పెరుగుదలపై చర్చించాలి. మోడీ ఆర్థిక విధానాలను చర్చించాలి. లేకుంటే ఎన్‌డిఎ పక్షాలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదు. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది బిజెపి పాలకులు ఆలోచన చేయాలి. ఎన్‌డిఎ భాసగ్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, ఇతర పార్టీలు కడా దీనిని విశ్లేషించాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకుందామన్న లక్ష్యాన్ని ప్రకటించడం లేదు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించారంటూ, చెప్పు కోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. కేవలం కాంగ్రెస్ ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహరధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని మొన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని తొలగించలేకపోతున్నామని గమనించాలి. సంస్కరణలంటే ప్రజల జీవన ప్రమాణాలు మారాలని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకోవడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హర్యానాలో మళ్లీ అధికారం నిలబెట్టు కోవడం..బిజెపికి ప్రజలు వత్తాసు పలుకుతున్నారని అనుకోరాదు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి కాశ్మీర్, హర్యానా ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపో తున్నాయో పరిశీలన చేయాలి. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు. ఇకపోతే అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడు తున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాద కరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తు న్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుం బాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచా రాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయ్యా యన్నది గుర్తించాలి. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. అంటే బ్యాంకులు రూ.2.85 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇలా బ్యాంకుల సొమ్ము కార్పొరేట్ల పాలు అవుతోంది. మోడీ ప్రభుత్వం వచ్చాక పరోక్ష పన్నులను, సెస్సులను పెంచి జనంపై భారాలు పెంచి, ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేట్లకు వివిధ రూపాల్లో రాయితీలు కల్పిస్తోంది. బడ్జెట్లో దాదాపు 8శాతం కార్పొరేట్ పన్ను రాయి తీల ద్వారా వారికి లక్షల కోట్ల రూపాయల లబ్ది చేకూర్చింది. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి వాటిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఇలా అన్ని విధాలుగా సంపన్నులకు ప్రజల సంపదను దోచిపెడుతున్న సర్కారు సామాన్య రైతులు, ప్రజలపట్ల మాత్రం కర్కశంగా వ్యవహరిస్తోంది. కరువు కాటకాల వలన, వరదలు, తుపాను వలన నష్టపోయి లేదా పంటకు న్యాయమైన ధర దక్కక తీవ్రం గా నష్టపోయిన కారణంగా బ్యాంకులో తీసుకున్న రుణం తిరిగి తీర్చలేని రైతుల నుండి మాత్రం ఎటువంటి మినహాయింపు లేకుండా వసూలు చేయాలని బ్యాంకు లను సర్కారు ఆదేశిస్తుంది. ఈ పదేళ్లలోనే పది లక్షల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఆర్థిక క్రమశిక్షణ ఏమయినట్లో మోడీ సర్కారే చెప్పాలి.

# పర్యావరణ హితం పట్టని పాలకులు



### పెరుగుతున్న పట్టణీకరణతో కాలుష్యం

### నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం

న్యూఢిల్లీ : పర్యావరణ పరిరక్షణ అన్నది కేవలం నినాదంగా మారింది. ఢిల్లీ విషయమే తీసుకుంటే వాతావరణ కాలుష్యం అరికట్టే చర్యలు కానరావడం లేదు. కోర్టులు మొత్తుకుంటున్నా పట్టింపు లేదు. కాలుష్యం కారణంగా తాను వాకింగ్‌కు కూడా వెళ్లలేక పోతున్నానని సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలు గమనార్హం. ఎంతగాపరిస్థితి దిగజారిందో గుర్తించాలి.ఢిల్లీ కాలుష్యపరిస్థితిలో మార్పు కానరావడం లేదు. గాలి నాణ్యత పడిపోతున్నా పట్టించుకోవడం లేదు. పంట వ్యర్థాలను కాల్చకుండా కూడా అరికట్టడం లేదు. మానవాళికి చెట్లు చేసే మేలేమిటో తెలుసుకోవడానికి ఎవరూ గూగుల్‌ను ఆశ్రయించనవసరం లేదు. పర్యావరణవేత్తలు చెబితే తప్ప తెలియని వారెవరూ లేరు. చెట్ల ఉపయోగాల గురించి బడి చదువుల దగ్గరనుంచి గురువులు నూరిపోయడమే ఇందుకు కారణం. దురదృష్టమేమంటే అధికార పీఠాలపై ఉన్న నేతలు, ఉన్నతాధికార వర్గంలో పనిచేస్తున్నవారు ఏ బళ్లో చదువుకుని ఆ స్థాయికి ఎదిగారోగానీ... దేశంలో 'అభివృద్ధి' పేరు చెప్పి వృక్ష సంహారం జరగని రోజంటూ దేశంలో ఉండటం లేదు. చెట్లను కాపాడటానికి పర్యావరణ ఉద్యమకారులు చేయని పోరాటమంటూ లేదు. ప్రాణవాయువును అందిస్తున్న వృక్షజాలాన్ని ధ్వంసం చేయాలా అని ప్రశ్నిస్తున్నారు. విభిన్న జాతుల పక్షుల్ని వీక్షించడానికి, తమ కెమెరాల్లో బంధించడానికి విహంగ ప్రేమికులు నిత్యం ప్రకృతి ఒడిలోకి వస్తారు. ప్రశాంతంగా స్వచ్ఛమైన వాయువు పీల్చి పునీతులు కావడానికి నగర వాసుల్లో అత్యధికులు ఎన్నుకునే పార్కులు, చెట్లు ఉన్నచోటే. ఇది లోపించడం వల్ల ఇటీవల ఢిల్లీ కాలుష్యం పీల్చలేనంతగా తయారయ్యింది. చెట్లనుంచి వీచే గాలిని ఆస్వాదిస్తూ వందలమంది సైక్లింగ్, జాగింగ్ చేస్తుంటారు. పాలకుల తీరు కారణంగా, నగాల వ్యాప్తి కారణంగా ముంబైతో సహా మన మహానగరాలు కాంక్రీట్ జంగిల్స్‌గా మారుతున్నాయి. ఉపాధి దొరుకు తుందని పల్లెలు వీడి వస్తున్న వారితో పట్టణీకరణ పెరుగుతోంది. ప్లాస్టిక్ విపరీతంగగా వాడకం పెరరిగి అనేకం కాలుష్య కారకాలుగా తయారయ్యాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్యభరిత నగరాలు 20 ఉంటే అందులో 15 మన నగరాలే. తీవ్ర ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రపంచంలోని 15 నగరాల్లో మన వాటా 11. ఈ నగరాల వాతావరణంలో, ఇక్కడి తాగునీటిలో మృత్యువు దాగుందని నిపుణులు చాన్నాళ్లుగా చెబుతున్నారు. నగర పౌరుల ఊపిరితిత్తుల్లోకి కొంచెం కొంచెంగా చొరబడుతున్న కాలుష్యం వారిని రోగగ్రస్తులుగా మారుస్తోంది. కేన్సర్, గుండె జబ్బులు వగైరాలకు కారణమవుతోంది. అనేకుల్లో అకాల వృద్ధాప్యాన్ని కలిగిస్తోంది. వారిని పనిపాటలకు దూరం చేస్తోంది. ఇదంతా మన పాలకులకు ఆందోళన కలిగించాలి. దీన్ని సరిచేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడానికి పురిగొల్పాలి. కాలనీలో చెట్లు పెంచాలి. ఉన్న చెట్లను తొలగించకతప్పదను కుంటే ఆ చెట్లను మరొకచోట పాతడానికి ప్రయత్నించాలి. ప్రపంచ అధ్యయన సంస్థలు చెబుతున్న వాస్తవాలను అమలు చేయాలి. ఇల్లు కట్టుకుందా మనో, ఉన్న ఇంటిని విస్తరించుకుందామనో ఎవరైనా తమ ఆవరణలో చెట్లు కొట్టాలంటే అందుకు అనుమతులు తీసుకోవడం అవసరం. కానీ తమకు అలాంటి నిబంధనలు వర్తించవన్నట్లు అధికార యంత్రాంగాలు ప్రవర్తిస్తున్నాయి. పాలకులే ఇలా చట్టాల్ని ధిక్కరించే స్థితికి దిగజారడం కారణంగా దేశంలో పర్యావరణం దెబ్బతింటోంది. ఇప్పటికైనా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

# ట్రాన్స్‌కోకు గుదిబండగా విద్యుత్ బకాయిలు

### బిల్లులు చెల్లించడంలో స్థానిక సంస్థల నిర్లక్ష్యం

హైదరాబాద్ : మున్సిపల్ పరిధిలో విద్యుత్ బకాయలు చెల్లింపు జరక్క అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో డిస్కంలకు రుణభారం పెరుగుతోంది. కొన్ని మునిసిపాలిటీలుగా మారాక కరెంట్ బిల్లు బకాయిపడితే మరికొన్ని గ్రామపంచాయతీల ఆదాయం లేక బకాయిలను మూటగట్టు కున్నాయి. వీధి దీపాలు, నీటి సరఫరాకు సంబంధించి విద్యుత్‌ను వాడుకుంటున్నా బిల్లులు చెల్లించడం లేదు. బిల్లుల చెల్లింపు విషయంలో మునిసిపాలిటీలు వ్యవహరిస్తున్న తీరు విద్యుత్ శాఖకు ఇబ్బందికరంగా మారిందని అధికారులు వాపోతున్నారు. దీంతోవిద్యుత్ బకాయిల చెల్లింపులో మునిసిపాలిటీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. మున్సిపాలిటీలు ట్రాన్స్‌కోకు చెల్లించాల్సిన బకాయిలు కోట్లలోపేరుకు పోయాయని సమాచారం. కొన్ని మునిసిపాలిటీలు ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకపోవడం విద్యుత్ శాఖకు భారంగా మారింది. వాటికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక నిధులు రావడం లేదు. దాంతో కార్యాలయాలకు కరెంట్ కట్ కాకుండా చూసుకుంటున్నారు. మిగిలిన వాటికి విద్యుత్ సరఫరా నిలిపి వేసే అవకాశంలేనందున పట్టించుకోవడం లేదు. దీంతో అనేక మునిసిపాలిటీల బకాయిలు కొన్నేళ్ల నుంచి పేరుకుపోయినట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నా రు.

# బియ్యం పథకంపై కొరవడిన ఆజమాయిషీ

### చౌక బియ్యంతో వ్యాపారం చేస్తున్న దళారులు

నిజామాబాద్ : చౌక బియ్యాన్ని తినడానికన్నా అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవుతున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. ఈ విషయాలన్నీ ప్రజందరికీ తెలుసు. రాజకీయ నాయకులు కూడా తెలుసు. కానీ ఎవరు కూడా దీనిపై చర్చించడం లేదు. ఎక్కడా ప్రస్తావించడం లేదు. తమకెందుకులే అన్న నిర్లిప్తతతే ఇప్పుడు ప్రభుత్వానికి గుదిబండగా మారింది. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల పరం అవుతోంది. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చుకున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. దీనిని కూడా గుర్తించడం లేదు. ధరలు పెంచితే ఎక్కడ ఓట్లు గల్లంతవుతాయో అన్న భయం పాలకులను వెన్నాడుతున్నట్లుగా ఉంది. ఈ మొత్తాన్ని రైతులకు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ధాన్యం కొనండని రైతులు చేస్తున్న ఆందోళనలను గుర్తించి వారికి అండగా నిలవాలి. కిలోబియ్యం పథకం దుబారాను తగ్గించి వాటిని ధాన్యం కొనుగోళ్లకు వెచ్చించాలి. కార్డులు తగ్గించడం కన్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం. ఇప్పటికైనా ఈ అక్రమాలను గుర్తిస్తే ఖజానాపై భారం తప్పుతుంది.

# బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై మరో కేసు


బాపట్ల : బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై మరో కేసు నమోదైంది. మంత్రి సత్యకుమార్ యాదవ్‌పై గతేడాది దాడికి సంబంధించి నందిగం సురేశ్‌పై తుళ్లూరు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. బోరుగడ్డ అనిల్ కుమార్ పేరును కూడా ఈ కేసులో చేర్చారు. ఇందులో ఏ1గా నందిగం సురేశ్, ఏ2గా బోరుగడ్డ అనిల్ పేర్లు ఉన్నాయి. గత ఏడాది మార్చి 31న అమరావతి ఉద్యమంలో భాగంగా రాజధాని గ్రామమైన మందడంలో నిర్వహించిన సమావేశానికి సత్యకుమార్ యాదవ్, మరికొందరు నేతలు వచ్చారు. తిరిగి వెళ్తున్న సమయంలో మూడు రాజధానుల శిబిరం వద్ద అప్పటి బాపట్ల ఎంపీ నందిగం సురేశ్, వైసీపీ నాయకుడు బోరుగడ్డ అనిల్ అడ్డుకున్నారు. తమ అనుచరులతో కలిసి ఇసుప రాడ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ సమయంలో నందిగం సురేశ్ తన అనుచరులను రెచ్చగొట్టినట్లు బీజేపీ యువజన నాయకుడు సురేశ్ తెలిపారు. అయితే అప్పుడు వైసీపీ ప్రభుత్వం ఉండటంతో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ మేరకు శు క్రవారం నాడు మళ్లీ ఫిర్యాదు చేశామని చెప్పారు.

# నాలుగు గంటల్లోనే హైదరాబాద్ టు విశాఖపట్నం

విశాఖపట్నం : హైదరాబాద్ నుంచి విశాఖ పట్నం వెళ్లాలంటే ఎంత సమయం పడుతుంది? సాధారణ రైళ్లలో వెళ్తే 12 గంటలు.. అదే వందేభారత్ రైలులో అయితే 8.30 గంటల్లోనే వెళ్లొచ్చు. కానీ అదే నాలుగు గంటల్లోనే హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లగలిగితే ఎలా ఉంటుంది.. అతి త్వరలోనే ఆ కోరిక తీరబోతుంది. హైదరాబాద్ నుంచి వైజాగ్ మధ్య రైలు ప్రయాణ సమయాన్ని తగ్గించే ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళిక కీలక దశకు చేరుకుంది. ఈ మేరకు శంషాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య సెమీ హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్ ఖరారైంది. సికింద్రాబాద్ నుంచి వైజాగ్‌కు ప్రస్తుతం రెండు మార్గాల్లో రైళ్లు వెళ్తున్నాయి. మొదటిది వరంగల్-ఖమ్మం-విజయవాడ మార్గం. రెండోది నల్గొండ-గుంటూరు-విజయవాడ. ఈ రెండు మార్గాల్లో గంటకు 110 నుంచి 130 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణిస్తున్నాయి. కానీ గంటకు 220కి.మీ. వేగంతో రైల్లు ప్రయాణించేలా ఇప్పుడు కొత్త మార్గాలను రైల్వే శాఖ ప్రతిపాదించింది. ఇందులో ఒకటి హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిని అనుకుని ఉన్నట్లుగానే ఉంటుంది. దీన్ని సూర్యాపేట, విజయవాడ మీదుగా మొదటి మార్గాన్ని ప్రతిపాదించింది. ఇందులో భాగంగా వైజాగ్ నుంచి విజయవాడ, సూర్యాపేట మీదుగా కర్నూలుకు మరో కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇది వైజాగ్ నుంచి మొదలై సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు మీదుగా కర్నూలు చేరుతుంది. వీటి ప్రిలిమినరీ ఇంజనీరింగ్, ట్రాఫిక్ (పెట్) సర్వే తుది దశకు చేరింది. ఈ సర్వే నివేదికను నవంబరులో రైల్వే బోర్డుకు సమర్పించనున్నట్లు తెలుస్తోంది. ఈ మార్గంలో శంషాబాద్, రాజమండ్రి విమానాశ్రయాలకు అనుసంధానించేలా ఈ ప్రణాళికను రూపొందించడం విశేషం. విమాన ప్రయాణికులు అతి తొందరగా స్వస్థలాలకు వెళ్లేలా ఈ సెమీ హైస్పీడ్ రైళ్ల ప్రణాళికను రూపొందించింది.

# మన పూజలో ఆరోగ్యసూత్రం

తిరుమల : పూజ అనేది కూడా ఒక యోగ ప్రక్రియ. మనసుతో చేసే వ్యాయామం. పూజ అంటే చాదస్తం కాదు .మన ఆరోగ్యం, మన జ్ఞానానికి సంబంధించిన విషయమని చెప్పాలి. యోగ ద్వారా మన ఆరోగ్యాన్ని మన కంట్రోల్‌లో ఉంచుకోవడం సాధ్యమని తేలింది. దానికి మరో రూపమే పూజా, ధ్యానంగా గర్తించాలి. గుడి అంటే మన స్వచ్ఛతకు చక్కటి ప్రదేశం. ధ్యానం అనేది మన మెదడుని మనమే ట్యూన్ చేసుకునే ప్రక్రియ. దీప ప్రజ్వలనం అనేది..... త్రాటకం అనే యోగ ప్రక్రియ. రోజూ ఓ మూడు నిమిషాలు నూనె దీపాన్ని తదేకంగా చూస్తే.... కంటి జబ్బులను అరికట్టవచ్చు అని పెద్దలు చెప్పిన మాట. ఏదైనా కష్టమైన మంత్రాన్ని ఓ 11 సార్లు జపిస్తే.. నాలిక మొద్దుబారదు. అది నాలికకు ఎక్సర్‌సైజ్. అందువల్ల ఎటువంటి కష్టమైన పదాలనైనా పలకగలిగే శక్తి వస్తుంది ..ధారణ శక్తి పెరుగుతుంది. భాష మీద పట్టు పెరిగితే...స్టేజ్ ఫియర్ కూడా పోతుంది. భూమిలో ఎక్కడయితే తరంగాలు కలుస్తాయో అక్కడ మూల విరాట్ ఉంటుంది. ప్రతిష్ఠించే ముందు రాగి రేకులను కాల్చి ఉంచుతారు. అవి ఈ తరంగాలకు ప్రేణగా పని చేస్తాయి. మనం గుడి చుట్టు ప్రదక్షిణలో తిరిగినపుడు ఆ తరంగాల శక్తి మన దేహానికి వస్తుంది. గుడిలోనే దేవుడు వుంటాడా అనేది ఒక వాదన.. ఎక్కడైన వుంటాడు కాని ఈ దేవాలయ దర్శనం అందుకు పెట్టారు. పుణ్యక్షేత్రాలు ఈ సూత్రంపైనే మీద ఆధారపడి వుంటాయి. ఇవి మన శరీరం లోని షఠ్ చక్రాలను ప్రభావితం చేస్తాయి. ఆడవారిని మగవారిని నగలు వేసుకుని గుడికి వెళ్ళమనేది మన సంపదను చూపించడానికి కాదు.. బంగారం వంటివి ఈ తరంగాలను బాగా గ్రహిస్తాయని. అదే విధంగా మంత్రోచ్ఛా రణలు అక్షర నియమంతో ఒక లయను కల్గి ఉత్తేజపరువస్తాయి.ఊరికే గాల్లో హారతి తీసుకుంటే చాలదు. తీర్థంలో పచ్చ కర్పూరం.. తులసి.. లవంగాలు ఇలా ఎన్నో.. పంచామృతంతో అభిషేకం చేసినవి తీర్థంగా ఇస్తారు. తడిబట్టలకి ఆక్సిజన్ ని ఎక్కువగా తీసుకునే గుణం ఉంటుంది.. అందుకే మడిని పాటిస్తారు. ఇవన్నీ కూడా మన సైన్సును ఆధారం చేసుకుని ఆచరించేలా చేసినవని గుర్తించాలి. వీటిని ఆచరిస్తే ఆరోగ్యం మనలను వెన్నంటి ఉంటుంది.



ఆధ్యాత్మికం

# ప్రయివేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తాను

## - మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్ టౌన్, అక్టోబర్26, (ది క్రైమ్ న్యూస్)** కరీంనగర్‌లో పలు ప్రయివేట్ విద్యసంస్థలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పట్టభద్రుడు తమ ఓట్లు నమోదు చేసుకోవాలని పలువురిని కోరారు. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ప్రయివేట్ స్కూల్ టీచర్స్ సమస్యలను మండలిలో పరిష్కారం చేస్తానని ప్రయివేట్ టీచర్స్ వారికి ప్రయివేట్ ఉద్యోగులకు వారి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారు అన్నారు. అదేవిధంగా పట్టభద్రులు తమ ఓటు నామోదు చేసుకోవాలని మీరు వేసే ఓటు ద్వారానే పట్టభద్రుల జీవితాలలో మార్పు తీసుకురావడం జరుగుతుందని, నవంబర్ 2021 లోపు డిగ్రీ పూర్తి చేసిన వారందరూ తమ ఓట్లు నామోదు చేసుకోవాలని కోరారు. పోయినసారి నామోదు చేసుకొని ఓట్లు వేసినవారు కూడ మళ్ళీ ఈసారి కూడ నామోదు చేసుకోవాలని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. నాకు ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రయివేట్ టీచర్స్ సమస్యలను పట్టభద్రుల, నిరుద్యోగుల, సమస్యలను మండలిలో మాట్లాడి వాటి పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తానని అన్నారు. అదేవిధంగా కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతిఒక్క పట్టభద్రుడికి దేశంలో ఎక్కడ లేనటివిధంగా కేవలం ఒక్క రూపాయకే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాను ఎందుకంటే నిరుద్యోగులు మరియు ప్రయివేట్ ఉపాధ్యాయులు, డిగ్రీలు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులు లేక ఇతర ప్రయివేట్ సంస్థలలో పనిచేసే వారి సమస్యలు నాకు తెలుసు చాలీచాలని జీతాలతో వారు జీవితాన్ని నెట్టుకోస్తున్నారు అలంటి వారికి వారు పనిచేసే ఏసంస్థ కూడ వారికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయించారు అలాంటి పరిస్థితిలో వారికి అరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అ కుటుంబం అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అందుకే నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారందరికీ కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయించి వారికి ఒక భరోసా కల్పిస్తునాని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలు విధ్య సంస్థల ప్రతినిధులు గంజి స్వరాజ్ బాబు, చుక్కరెడ్డి, మల్లికార్జున్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీపీసీభూనిర్వాసితుల వంటవార్పు కార్యక్రమానికి బిఆర్ఎస్ మద్దతు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఎన్టీపీసీ భూనిర్వాసితులు 28 తేది సోమవారం రోజున నిర్వహిస్తున్నా వంట వార్పు కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ పార్టీ మద్దతు తెలుపుతున్నామని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. ఎన్ టి పి సి నవరత్న కంపెనీ అని పేరుకు మాత్రమే దీపం కింద చీకటి అనే చందంగా భూములను త్యాగం చేసిన నిర్వాసితులకు ఏమాత్రం న్యాయం చేయడం లేదన్నారు. కోట్లాది నిధులు వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు కానీ నిర్వాసితుల నివాసం ఉన్న గ్రామాల్లో మాత్రం కనీస మౌలిక వసతులు కలిపించడం లేదన్నారు. ఉద్యమం తో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించడం తో పాటు భూనిర్వాసితులకు అండగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్ శ్రీనివాస్ శంకర్ దాసరి అనంద్ పాల్గొన్నారు.?

# పిల్లల ఆరోగ్యానికి దివ్య ఔషధం, సర్వ రోగ నివారిణి, స్వర్ణ ప్రాషణ...

## - ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ రావణ వేణి ప్రభాకర్





**కరీంనగర్ టౌన్, అక్టోబర్26(ది క్రైమ్ న్యూస్):** పిల్లల ఆరోగ్యానికి దివ్య ఔషధమే కాకుండా సర్వరోగ నివారిణిలా పనిచేసే ఏకైక ఆయుర్వేద ఔషధం స్వర్ణ ప్రాసణ అని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు, సంహిత ఆయుర్వేద హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ రావన వేణి తెలిపారు. కరీంనగర్ పట్టణం భగత్ నగర్ లోని శ్రీ సంహిత ఆయుర్వేద హాస్పిటల్ లో పిల్లలకు స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని స్వీకరించే శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వర్ణప్రాసన ఔషధాన్ని సేవించడానికి విశేష సంఖ్యలో పిల్లలు తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రావనవేణి ప్రభాకర్ మాట్లాడుతూ దాదాపు ఏడు నెలలుగా పిల్లలు ఈ స్వర్ణ ప్రాషణ ఔషధాన్ని తీసుకుంటున్నారని , దీంతో పిల్లల్లో చాల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా తరచూ వచ్చే జలుబు ,దగ్గు , ఇతర సీజనల్ వ్యాధులు ఎక్కువగా రావడం లేదని, . పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగిందని, వాళ్ళ మానసిక ఎదుగుదలలో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు., ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరగడం, జీర్ణ సంబంధ విషయాలలో కూడా మంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు, స్వర్ణప్రాసన ఔషధం పిల్లల్లో ఆరోగ్యానికి ఒక సర్వరోగ నివారిణి లాగ పని చేస్తుందన్నారు. ఈ ఔషధాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని, ప్రతినెలా క్రమం తప్పకుండా 30 నెలలు తీసుకున్నట్లైతే పిల్లల్లో అద్భుత మైన ఫలితాలు కలుగుతాయన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ ఔషధం పై అనేక క్లినికల్ ట్రయల్స్ జరిగాయని , దేశ వ్యాప్తంగా అన్ని ఆయుర్వేద హాస్పిటల్ లలో ఈ ఔషధాన్ని ఇస్తున్నారని, నిరభ్యంతరంగా పిల్లలకు ఈ ఔషధాన్ని ఇవ్వవచ్చని ఆయన తెలియజేశారు. దాదాపు పన్నెండు సంవత్సాల నుండి ఈ ఔషధాన్ని పిల్లలకు ఈ ఔషధం చేరాలనే సత్ సంకల్పంతో అతి తక్కువ ధర కేవలం వంద రూపాయలకే ఈ ఔషధాన్ని ఇస్తున్నామన్నారు. ప్రజలందరూ పిల్లల ఆరోగ్యం భవిష్యత్తుకు అవసరమైన ఈ ఔషధాన్ని ఉపయోంచికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డా.సుశృత ప్రియదర్శిని, కరుణాకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని సర్వేచేయాలి..

## - 44 వ కార్పొరేటర్ మెండి శ్రీలత ఆవేదన



**కరీంనగర్ టౌన్, అక్టోబర్26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ రేకుర్తిలోని సర్వే నెం. 55లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు పాల్పడిన కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు తప్పుడు ప్రకటనలు మానుకొని నిజాయితీని నిరూపించుకోవాలని 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలతచంద్రశేఖర్ సవాలు విసిరారు. బాధ్యతాయుత పదవిలో ఉన్న మేయర్ సునీల్ రావు సర్వే నెం. 66లో ఎలాంటి అనుమతి లేని అక్రమ లేఅవుట్ను ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. అక్రమ లేఅవుట్లు జరగకుండా చూడాల్సింది పోయి.. ఆ ప్లాట్లు సక్రమమే అని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా సర్వే నెం. 65కు ఆనుకొని ఉన్న చెరువు పక్కన గల దళితుల స్మశాన వాటికకు సంబంధించి గతంలో రూ. 20 లక్షల నిధులతో దింపుడు కల్లం గద్దె, బోరు బావి, స్నానాల గదులను నిర్మించి అప్పటి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా 2017 జనవరి 13న ప్రారంభించారని గుర్తుచేశారు. మేయర్ కొనుగోలు చేసిన 9 ప్లాట్లను ఆనుకొని ఉన్న స్మశాన వాటికలోని దింపుడు కల్లం గద్దె, బోరు బావి, స్నానాల గదులను నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ ఉ ద్యోగుల సహకారంతో ఉద్దేశ్యపూర్వకంగా కూల్చివేసి ఆక్రమణ చేశారని తెలిపారు. నిర్మాణాలు కూల్చివేసిన స్థలంలో రోడ్డు నిర్మాణం చేపట్టి ఎస్సీలకు అన్యాయం చేసేవిధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. మేయర్ కొనుగోలు చేసిన ప్లాట్లకు సర్వే నెం. 55లోని ప్రభుత్వ భూమిని కలుపుకొని మున్సిపల్ అనుమతి లేకుండా ప్రహారీగొడ నిర్మానాన్ని పూర్తిచేశారని వెల్లడించారు. సర్వే నెం. 55లో ఉన్న కొంత ప్రభుత్వ భూమిని కూడా మేయర్ ఆక్రమణ చేపట్టిన విషయం నిజం కాకపోతే వెంటనే సర్వే చేసి మేయర్ నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సామాన్యునికో న్యాయం, కరీంనగర్ ప్రథమ పౌరుడికో న్యాయం ఆస్తులను మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ధ్వంసం చేసిన సునీల్ రావు మున్సిపల్ ఆక్ట్ 2019 సెక్షన్ 66(2) ప్రకారం మేయర్ పదవికి అనర్హుడని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# యువత పల్లకి మోసే బోయాలుగా కాకుండా పాలించే నాయకులుగా ఎదగాలి

## - బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్..



**గొల్లపల్లి, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల గొల్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ట మహేష్ మాట్లాడుతూ...దేశంలోనే అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని, దేశ రక్షణే లక్ష్యంగా పని చేస్తున్న పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు. మండలంలో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకే బీజేపీలో అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, యువతకు బీజేపీ సముచిత స్థానం కల్పిస్తుందని యువత పల్లకి మోసే బోయలుగా కాదు రాజ్యాన్ని పాలించే నాయకులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్, యువ మోర్చ మండల అధ్యక్షులు లక్కకుల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు సిలివెరి సత్యం, భీమా మహేష్, సిద్దుల రాజేశం,వనపర్తి రాజేందర్, బీ జే వై ఎం పట్టణ అధ్యక్షులు సంగెం కళ్యాణ్, ఆర్టీఐ సెల్ కన్వీనర్ తిరుపతి, శ్రీనివాస్,చందు, మల్లయ్య, రాజన్న, గంగరజం తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు

## - బండి రమేష్

**కూకట్ పల్లి అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసింది అన్న ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గతంలో 10 సంవత్సరాలు?అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కృష్ణారావు, నేడు మళ్లీ పెండింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పినట్టు 95 శాతం పనులు పూర్తి చేస్తే ఇంకా చేయటానికి ఏమీ మిగిలి ఉండవని, అయినా పదేపదే కృష్ణారావు తాను నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నాను అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని బండి రమేష్ ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి 10 ఏళ్లలో చేయని పనులను, సగం చేసి వదిలేసిన పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బండి రమేష్ పేర్కొన్నారు. తన అసమర్థ నిర్వాకాన్ని ఎమ్మెల్యే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయని చెప్పే ఎమ్మెల్యే ఇంకా చేయాల్సినవి ఏమున్నాయో ప్రజలకు తెలపాలన్నారు. గత రెండు పర్యాయాలుగా చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని బండి రమేష్ ప్రశ్నించారు.




# ఫర్టిలైజర్ యజమానులు బిల్లులు లేకుండా అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు

## - జిల్లా వ్యవసాయ అధికారి సి హెచ్ రాంచందర్



**ఎండపల్లి, అక్టోబర్ 26, (ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని వెల్గటూర్, చెగ్యం, జగదేవ్ పేట, గుల్లకోట గ్రామాలలోని ఫర్టిలైజర్ షాప్ లని జిల్లా వ్యవసాయ అధికారి సి హెచ్ రాంచందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ లోని స్టాక్ రిజిస్టర్ లు, బిల్లులు ,ఈ పాస్ మిషన్ లు, రైతువారి కొనుగోళ్ల రిజిస్టర్ లు పరిశీలించి బిల్లులు లేకుండా అమ్మకాలు జరపారాదని, స్టాక్ రిజిస్టర్‌లో తేడాలు ఉంటె చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాంనూర్ గ్రామంలో క్షేత్ర స్థాయిలో డి సి ఎస్ ఆప్ లో పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ఎండీ ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్








**ఎండపల్లి, అక్టోబర్ 26(ది క్రైమ్ న్యూస్ ):** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యం ముంపు బాధితులకు ప్రభుత్వం నుండి విడుదల చేసిన 126ఇండ్లకు 18కోట్ల రూపాయలకు సంబంధించిన చెక్కులను శనివారం చెగ్యం గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులతో కలిసి పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 18కోట్ల రూపాయలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్న ఏ ఒక్క నాయకుడు ఇక్కడి బాధితుల గురించి పట్టించుకోలేదని, ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద ఎంతో మంది భూములు, ఇండ్లు కోల్పోవడం జరిగిందని, చాల సంవత్సరాలుగా ఇక్కడి ప్రాంత ప్రజలు పరిహారం కోసం ఎదురుచూడటం జరుగుతుందని, తను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పరిహారం విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని, మంత్రి శ్రీధర్ బాబుని కలిసి వారితో మాట్లాడి భూ నిర్వాసితులకు పరిహారాన్ని అందించలని కోరగా వారు సైతం సకాలంలో సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేగ్యం గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇంక పరిహారం రాని బాధితులు ఎవరైనా ఉన్న వారికి కూడా పరిహారం అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లో 4జి సేవలు




**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ ,4జి సేవలు అందించాలని తెలంగాణ ఆంధ్ర పదేశ్ కంట్రోలర్ కమ్యూనికేషన్ అకౌంటింగ్. ఇంచార్జ్ తారాచంద్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ ఎస్ తారాచంద్ కంట్రోలర్ కమ్యూనికేషన్ అకౌంటింగ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి జిల్లాలో బిఎస్ఎన్ఎల్, టి ఫైబర్ వారు చేపడుతున్న ఇంటర్నెట్ 4జీ మొబైల్ టవర్స్ అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీసీఏ తారాచంద్ మాట్లాడుతూ నేటి రోజుల్లో సెల్ అంతర్జాల సేవలు చాలా అవసరమని ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రాధాన్యత బట్టి టవర్లు నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్, 4జి మొబైల్ సేవలు అందించడం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇంటర్నెట్ మరియు ఫోర్ జి మొబైల్ సేవలు అందించడం కోసం తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో బిఎస్ఎన్ఎల్ వారు చేపడుతున్న అభివృద్ధి పనులు జిల్లా పంచాయతీ , జిల్లా ప్లానింగ్ అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. మారు మారుమూల ప్రాంతాలలో టవర్లు ఏర్పాటు చేయటానికి ప్రజల్లో రేడియేషన్ గురించి వీడియోల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా మారుమూల గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులు మరియు ప్రజల అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్ఐసిడిఐజి సుశీల్ కుమార్, బిఎస్ఎన్ఎల్ డీజీఎమ్ శ్రీనివాస ఏటీఎం సుధీర్ ఎస్ డి ఈ సక్రు నాయక్, షకీల్, బాలాజీ, ఉదయ్, శివరాంజీ, టి ఫైబర్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్



**జమ్మికుంట అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఎమ్మార్వో రమేష్ బాబుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6500 పైగా పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌లు పెండింగ్‌లో ఉన్నాయి అని తెలియజేశారు. వాటిపైనఇంతవరకు కూడా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం చర్చ పెట్టిన దాఖలాలే లేవు గత కొన్ని రోజుల ముందు డిగ్రీ కళాశాల యజమాన్యాలు కళాశాలలకు బంద్ చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తానని హామీ ఇచ్చిన పరిస్థితి ఉంది కానీ ఇంతవరకు దానిని అమలు చేయకపోగా కనీసం ఆ అంశంపై చర్చ కూడా పెట్టలేని పరిస్థితి ఉంది. విద్యార్థులు కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్న కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెక్కినట్టుగా వ్యవహరిస్తున్నారు కావున తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.లేనియెడల రానున్న రోజుల్లో మంత్రుల ఎమ్మెల్యేలకార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించడంజరిగింది. ఈ కార్యక్రమంలో మండలనాయకులు కలకోట అఖిల్ సందేశ్ సిద్దిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ లోని పారిశుద్ధ కార్మికులకు శనివారం మండల పంచాయతీ అధికారి కాటం భాస్కర్ దుస్తులను అందజేశారు. అలాగే దుస్తులతోపాటు బూట్లు సబ్బులు మరియు ఇతర సామాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, కారోబార్ బర్ల భూమయ్య, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# భారతి విద్యాలయ స్కూల్లో ఆకర్షణీయంగా ఎడ్యుకేషన్ ఎక్స్ పో



**కూకట్ పల్లి అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ లోని భారతి విద్యాలయ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో ఆకర్షణీయంగా అలరించింది. శనివారం పాఠశాల ప్రాంగణంలో ఎల్.కె.జి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల నమూనాలు, ప్రాజెక్ట్స్ ను విద్యార్థులు తయారు చేసి తీసుకువచ్చారు. పిల్లలు తెచ్చిన నమూనాలను పాఠశాల ఛైర్మెన్ ఇంద్రసేన రెడ్డి, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయురాళ్లతో కలిసి నమూనాలాను తిలకించారు. విద్యార్థులు వారు తెచ్చిన ఇన్నోవేటివ్ ల గురించి చక్కగా వివరించారు. అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడుతాయని, పిల్లలు తెచ్చిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న బజాజ్ ఆటో లిమిటెడ్ అవగాహన కార్యక్రమం



**కూకట్ పల్లి అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** బజాజ్ ఆటో లిమిటెడ్ అభినందన్ బజాజ్, వరుణ్ బజాజ్, సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ లో ఎన్.యెస్ 400 బజాజ్ వాహనం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వాహన ప్రియులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బజాజ్ వాహనాలను నడిపి తమ అభిప్రాయాలను కంపెనీ నిర్వాహకులతో పంచుకున్నారు. ఈ సందర్బంగా బజాజ్ ఆటో లిమిటెడ్ రీజినల్ మేనేజర్ కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ తమ కంపెనీలో నూతనంగా వచ్చిన ఎన్.ఎస్ 400 ద్విచక్ర వాహనం ఆవశ్యకతను వాహనదారులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా వాహనాన్ని నడిపే విధానంతో పాటు వాటికి సంబంధించిన వివరాలను వాహనదారులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ స్టాలిన్, సేల్స్ మేనేజర్లు మౌర్య, సూర్య, సెలెక్ట్ బజాజ్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కీర్తిశేషులు జంగిలి అమృతకు నివాళులు

## - దశదిన కార్యక్రమంలో పాల్గొన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఇన్స్పెక్టర్ జంగిలి రమేష్ (ఎస్.ఐ) మాతృమూర్తి జంగిలి అమృత అనారోగ్యంతో మృతి చెందగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి దశదిన కార్యక్రమం లో పాల్గొని జంగిలి అమృత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఇన్స్పెక్టర్ జంగిలి రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. జంగిలి అమృత మృతి బాధాకరమని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు తొట్ల తిరుపతి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎల్లా రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు, తాజా మాజీ ఎంపిటిసి కొట్టే సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక సత్తన్న, బండ గోపాల్, బంకు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు పిఏ ఆకుల చంద్రశేఖర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ శనివారం లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. నియోజకవర్గంలోని కాటారం, మహదేవ్ పూర్, మహా ముత్తారం, మల్హర్, పలిమెల, మండలాలకు చెందిన 48 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చంద్రశేఖర్ అందజేశారు. ఇందులో కాటారం మండలం కు 8 చెక్కులు మల్హర్ మండలానికి 28 చెక్కులు మహా ముత్తారం మండలానికి ఆరు చెక్కులు మహదేవ్పూర్ మండలానికి పది చెక్కులు పలిమెల మండలానికి రెండు చేక్కులను ఆయన నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆయా మండలాల్లోని లబ్ధిదారులు అనారోగ్యంతో బాధపడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు అర్జీ పెట్టుకోగా వారికి శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కావడంతో ఆయా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇంటి వద్దకే తమకు చెక్కులు అందజేసే విధంగా చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మరియు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

## - హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి





**ఇల్లందకుంట అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఏసీపి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించి, స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి కేసులను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు న్యాయం చేయాలనీ, 100 డయల్ కు త్వరితగతిన స్పందించాలని, పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవార్తించాలని, దొంగతనాలు జరగకుండా చూడాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్, ఇల్లందకొండ ఎస్సై రాజా కుమార్, ఏ ఎస్ ఐ రవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోపణలు తప్ప అభివృద్ధిపై ద్యాస లేదు..

**- ముఖ్యమంత్రి,మంత్రులపై కౌశిక్ వ్యాఖ్యలు అర్థరహితం. - కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న..ప్రణవ్ - హుజూరాబాద్‌లో నీ అరాచకాలు సాగవు - ఆరోపణలు తప్ప అభివృద్ధిపై ద్యాస లేదు - ఎం.ఎల్.సీ గా ఉన్న సమయంలో ప్రజలకు నీవు చేసింది శూన్యం - కౌశిక్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన ప్రణవ్ - దళితులకు అన్యాయం చేసింది నీవు కాదా? - మార్కెట్ కమిటీల చైర్మెన్ నియమించడంలో వివక్ష చూపెట్టవ్.. - నిరుద్యోగుల ఉసురుపోసుకొన్నది బీఆర్ఎస్ - వొడితల ప్రణవ్ బాబు**

**హుజురాబాద్ అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారతీరుపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆగ్రహన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రుల మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని,పార్టీ మారిన ఎమ్మెల్యేల పట్ల మాట్లాడే కౌశిక్ రెడ్డి నిజంగా మొగోడు అయితే హుజురాబాద్ నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిపి చూపించాలని అన్నారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక స్కాంలు చేస్తే,10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక స్కీములు ప్రవేశపెట్టమని అన్నారు. పదేపదే ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ నాయకులపై మాట్లాడితే పెద్ద లీడర్ అవుతానని అనుకోవడం కౌశిక్ రెడ్డి భ్రమ అని కెసిఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.గతంలో తాను చెప్పినట్టుగా కౌశిక్ రెడ్డి ఒక బ్లాక్మెయిల్ స్టార్ అని సూసైడ్ పేరు చెప్పి హుజురాబాద్‌లో గెలిచాడని అన్నారు.హుజురాబాద్ మార్కెట్ విషయంలో ఇక్కడి ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని చేశాడని,దళితుల పట్ల వివక్ష చూపెట్టాడని కేవలం ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకున్నాడని, ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేయకుండా,పూర్తి స్థాయిలో దళిత బంధు ఇవ్వకుండా అన్యాయం చేశాడని అన్నాడు. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా రెండు సంవత్సరాలు ఉండి ఇక్కడ ప్రజలకు అభివృద్ధి కూడా చేయలేదని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాను హుజురాబాద్ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని అన్నాడు. అధికారంలోకి వచ్చిన పది నెలలలోపే తాము 10 కోట్ల నిధులను అభివృద్ధి చేసి చూపెట్టమని హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు 30 లక్షలు కేటాయించామని అలాగే ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి హుజురాబాద్ గ్రౌండ్ ట్రాకర్, ధమ్మక్కపేట గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కారం చేస్తున్నామని త్వరలోనే వాటన్నిటికీ సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకొని వారి ఉసురుపోసుకున్న పార్టీ బిఆర్ఎస్ అని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ప్రభుత్వానికి, ప్రజలకు తాను వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆరు గారెంటీలు అమలు చేశామని, పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేసిందని సాంకేతిక కారణాల వలన ఆగిన వారికి త్వరలోనే చేస్తామని అన్నారు.



# పోస్టల్ ఖాతాలలో సొమ్ము లూటీ

**- పోస్ట్ ఆఫీస్‌లో దాదాపు 30 లక్షల రూపాయల డిపాజిట్ దారుల నిధులు స్వాహా**
**- డిపాజిట్ దారుల చేతికి**
**- నకిలీ పాస్ పుస్తకాలు, రసీదులు**
**- లబోదిబోమంటున్న డిపాజిట్ దారులు**
**- విచారణ చేపట్టిన పోస్ట్ ఆఫీస్ అధికారులు**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం బేగంపేట పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ దారుల నకిలీ పాస్ పుస్తకాలు రసీదులు ఇచ్చి దాదాపు 30 లక్షల రూపాయలు నిధులు స్వాహా అయినట్టు పోస్ట్ ఆఫీస్ అధికారులు గుర్తించడం జరిగింది. గ్రామీణ ప్రజలు చాలావరకు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారై కూలి నాలి చేసుకొని జీవనం సాగిస్తుంటారు. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు కావడంతో కష్టపడి సంపాదించిన దాంట్లో కొంత రోజు వారి అవసరాలకు పోను, మిగిలింది పొదుపు చేసుకోవాలనే ఉద్దేశంతో సంపాదించిన దాంట్లో కొంచెం తమ పిల్లల భవిష్యత్ కోసం,కొంత మేర వృద్ధాప్యం లో ఆసరాగా ఉంటుందని వివిధ పథకాల్లో పెట్టుబడులు పెడుతూ పొదుపు చేస్తుంటారు. కాయ కష్టం చేసి ప్రతి పైసా పైసా కూడబెట్టి పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేస్తే డిపాజిట్ చేసిన నగదున గల్లంతు కావడంపై డిపాజిట్ దారులు ఆందోళన చెంది పోస్ట్ ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. దీంతో శనివారం బేగంపేట పోస్ట్ ఆఫీస్ లో నిధుల గల్లంతు పై జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ లో విధులు నిర్వహించే ఇన్స్పెక్టర్ మోహన్ , గోదావరిఖని పోస్ట్ ఆఫీస్ లో ఎంవోగా విధులు నిర్వహించే ప్రసాద్, పెద్దపల్లి పోస్ట్ ఆఫీస్ లో విధులు నిర్వహించే సంపత్, కుమార్ స్వామి, పోస్ట్ ఆఫీస్ అధికారులు విచారణ చేపట్టారు. దాదాపు 206 మంది డిపాజిట్ దారుల ఖాతాలను, రసీదులను పరిశీలించగా దాదాపు 30 లక్షల రూపాయల వరకు నిధులు స్వాహా అయినట్లు వారు గుర్తించారు. బేగంపేట పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహించే హేమా నకిలీ పాస్ పుస్తకాలు రసీదులు డిపాజిట్ దారులకు అంటగట్టి వారి ఖాతా లో జమ చేసిన నగదును సొంత అవసరాలకు వాడుకోవడం జరిగింది. ఇంకా డిపాజిట్ బాధితుల నుండి పూర్తి వివరాలు సేకరించి నివేదికను పై అధికారులకు పంపివ్వడం జరుగుతుందని పోస్ట్ ఆఫీస్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా..

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**జమ్మికుంట అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు... జమ్మికుంట కు విచ్చే సిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు... రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ ( ఎంబీఎస్ )అమలు కు కృషి ... మినిమం బేసిక్ శాలరీ ఎంబిఎస్ అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు..రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు... మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడు తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు, గందరగోళంలో విద్యార్థులు..

**- పాఠశాల తరగతులు నడుస్తున్న విద్యార్థులకు ఇబ్బందికరంగా ప్రచారం - అభ్యర్థులకు వత్తాసు పలుకుతున్న పాఠశాల యాజమాన్యం**

**జమ్మికుంట అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో, ఎమ్మెల్సీ బరిలో నిలిచే అభ్యర్థులు కాదేది ప్రచారానికి అనర్హం అనే విధంగా దూసుకుపోతున్నారు. గత కొన్ని రోజులుగా జమ్మికుంట పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలో తరగతుల నడుస్తున్న సమయంలో పాఠశాలలకువచ్చి ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ ఓటుకొరకు జోరుగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఏకాగ్రత కోల్పోతున్నారు.ఇలాంటి ప్రచారాలను పాఠశాల పని దినాల్లో కాకుండా పాఠశాల సెలవు రోజుల్లో పెట్టాలని చెప్పాల్సింది పోయి వారికే మద్దతు పలుకుతున్నారు. పాఠశాల యాజమన్యాలు అభ్యర్థులకు వత్తాసు పలుకుతూ విద్యార్థులను ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాల బయట ఏర్పాటు చేసుకోవాల్సిన పరిచయ, ప్రచార కార్యక్రమాలు స్కూలు వర్కింగ్ అవర్స్ లో ఏర్పాటు చేసుకోవడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. తమ గెలుపు కోసం పాఠశాల క్లాసులు నడిచే సమయంలో విద్యార్థుల ఏకాగ్రతకు భంగం కలిగిస్తూ, సమయాన్ని వృధా చేస్తున్నటువంటి అభ్యర్థులు రేపు గెలిచినాక విద్యార్థుల పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రాకముందే ఇంత హంగామా సృష్టిస్తున్న అభ్యర్థులు, కోడ్ వచ్చి ఎలక్షన్స్ సమీపిస్తే విద్యార్థులను అసలు చదువుకొనిస్తారా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వీటిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించ వలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## రామగుండం రుడ చైర్మన్‌గా కొలిపాక సుజాత ?



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి కమాన్ పూర్ మండలం కల్వచర్లకు చెందిన రామగుండం కార్పొరేటర్ కొలిపాక సుజాతకు రుడ చైర్మన్ పదవి వరించనున్నట్లు సమాచారం. రామగుండం కార్పొరేషన్ నుండి రుడా రుడాగా ఇటీవలే తెలంగాణ ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. దీంతో ఎందరో ఆశాబాహులు తమకే చైర్మన్ పదవి లభిస్తుందని చూస్తున్నారు. అలాగే గత ఎన్నికల్లో అందరితోపాటు కొలిపాక సుజాత సైతం ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజ్ ఠాకూర్ కు వెన్నంటి ఉండి విజయ సాధనలో కీలకపాత్ర వహించారు. రామగుండం రుడ చైర్మన్ పదవికి ఎందరో ఆశాభావులు తమ వంతుగా పైరవీలు చేసుకుంటున్నారు. అలనాడు మాజీ దివంగత స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు శిష్యురాలిగా రాజకీయ అరంగేట్రం చేసిన కొలిపాక సుజాతకు మంచి రాజకీయ అనుభవం ఉంది. 1998, 2009 వరకు రామగుండం మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా పని చేశారు. అలాగే 1999 నుండి 2004 వరకు అలాగే 2004 నుండి 2009 వరకు 2019 నుండి 2024 వరకు ఆమె రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్ గా గెలుపొందారు. ఇప్పటివరకు ఓటమి ఎరుగని నాయకురాలుగా చరిత్ర సృష్టించారు. ఆమె ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఉపాధ్యక్షురాలుగా కొనసాగారు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. గత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజామాబాద్ నుండి పరకాల వరకు శ్రీధర్ బాబుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఎన్నికలకు ముందు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో ఎల్లంపల్లి నుండి పెద్దపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఉన్నత చదువులు చదివిన కొలిపాక సుజాతకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో పాటు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ దీవెనలు ఉన్నట్లు సమాచారం. కాగా రాజకీయంగా ఎంతో అనుభవం గల కొలిపాక సుజాతకు అనుభవంతో పాటు అందరితో కలుపుగోలుగా ఉండే ఆమెకు ఈ పదవి వివరించనున్నట్లు సమాచారం. ఈమెతోపాటు పాతిపెల్లి ఎల్లయ్య, ది టి బాలరాజు, కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, ఎన్టిపిసికి చెందిన పలువురు నాయకులతోపాటు 8వ కాలనీ చెందిన మరికొందరు నాయకుల పేర్లు రుడ చైర్మన్ పదవికి ఆసక్తి చూపిస్తున్నట్లు ఎవరికి వారే పావులు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం




**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 26(క్రైమ్ న్యూస్):** ఐక్యరాజ్యసమితి దినం, ప్రపంచ పోలియో దినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ కరీంనగర్ ప్రతినిధులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీ సత్య వర్ధన్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దోషించుకుని దాన్ని సాధించేందుకు కఠోరంగా శ్రమించాలని సూచించారు. ఎంత కష్టమైనా వెనక్కి తగ్గకుండా లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల లెక్చరర్లు ప్రిన్సిపాల్ ను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వీ సత్య వర్ధన్ రావు ,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్క శరత్ కృష్ణ మ్యాడమ్ శివకాంత్, ప్రోగ్రాం చైర్మన్ సింగమరాజు, లయన్ మెంబర్ కంభం ప్రసాద్, లెక్చరర్లు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న ఇసుక వేలం



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో గల ఒక ట్రాక్టర్ ఇసుకను ఈనెల 29వ తేదీన వేలం వేయనున్నట్లు తహసిల్దార్ వాసంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుకను బహిరంగ వేలంలో అమ్ముటగాను క్రింద పరచిన ప్రదేశం అనగా పోలీస్ స్టేషన్ కమాన్ పూర్ ఆవరణలో గల ఇసుక వేలం వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈనెల 29వ తేదీన 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో విలవేయడం జరుగుతుందని ఆసక్తి గలవారు వారి యొక్క జీఎస్టీ లైసెన్స్ తో హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే నిర్ణయించిన ప్రకారం 5 ధరావత్తు కట్టుటకు సిద్ధపడి హాజరు కావాల్సి ఉంటుందని ఆమె అన్నారు. అలాగే పాల్గొనేవారు రిటర్న్ కాఫీ సమర్పించవలెను వేలం దక్కని వారికి వేలం ముగిసిన అనంతరం చెల్లించిన పైకమును రసీదు తీసుకొని సొమ్ము తిరిగి ఇవ్వబడును అన్నారు. ఎక్కువ పాట పాడిన వారికి సరుకు స్వాధీనపరచుట జరుగునని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఆమె అన్నారు.

# విద్యావేత్త నరేందర్ రెడ్డి పై కాంగ్రెస్ నజర్!

- అధిష్టానం పిలుపుతో..హుటాహుటిన ఢిల్లీకి పయనం.
- పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదులో ముందు వరుసలో నరేందర్ రెడ్డి







కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్ 26(క్రైమ్ న్యూస్): కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకు పోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరపున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు,విద్యావేత్తలు. న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై ఫోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.

ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 'మత్తు'లఘు చిత్ర నటులకు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మత్తు లఘు చిత్రంలో నటించిన నటి నటులకు ఘన సన్మానం జరిగింది. గోదావరిఖని మార్కండేయ కాలనీ రెయింబో స్కూల్ లో జరిగిన మత్తు లఘు చిత్రం జాతియ అవార్డు గెలుచుకున్న సందర్భంగా నటీనటులను సాంకేతిక నిపునులకు అభినందించడం జరిగింది . అందులో భాగంగా ఆ చిత్ర కథ రచయితగా కుమార్ పటేల్ కు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ చేతుల మీదుగా సత్కారం జరిగింది .ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు స్వామి అమరేందర్ కార్యదర్శి దామర శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎసిపి మడత రమేష్, సీని దర్శకులు నిర్మాత వర్మ చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, సెనియర్ దర్శకులు దామెర శంకర్, మ్యాజిక్ రాజా, మంథని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ.2లో క్వార్టర్ల కౌన్సిలింగ్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక సీ ఈ ఆర్ క్లబ్‌లో శనివారం సింగరేణి రామగుండం రెండవ డివిజన్ యాజమాన్యం ఉద్యోగులకుక్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించింది. ఈ కౌన్సిలింగ్‌కు జిడికే 11 ఇంక్లైన్, ఓసిపి-1లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో ఇంతవరకు క్వార్టర్ లేని వారు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కావాలనుకున్న వారు హాజరయ్యారు. ఇకఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌లో 490 క్వార్టర్స్‌కు గాను 276 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, ఇందులో155 మంది హాజరు కాగా, 127 మంది ఉద్యోగులుకు యాజమాన్యం క్వార్టర్లు అలాట్ చేసింది. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్. సంతోష్ కుమార్, ఏఐటియుసి నాయకులు శ్యాంసన్, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని జేఎన్టీయూహెచ్‌లో బాలికల హాస్టల్‌లో జిమ్ ఏర్పాటు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం మంథని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల లోని బాలికల హాస్టల్ లో 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జిమ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వర్రావ్ శనివారం రాత్రి ప్రారంభించారు. జిమ్ ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని శరీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక వ్యాయామం యోగా వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలని బాలికలు ఫిట్గా ఉండాలని రిజిస్ట్రార్ సూచించారు. బాలుర హాస్టల్లో ను జిమ్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, డిఇఇ సతీష్, ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, ఉద్యోగులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడుతాం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్ టియుసి టిఎస్ ఈఈ -327 డివిజన్ అధ్యక్షులు ఎస్కే పాషా, ప్రధాన కార్యదర్శి కె . వీర సోములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఐఎన్ టీ యూ సీ (టిఎస్ ఈఈ -327) యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సంఘం అండగా నిలుస్తుందన్నారు. వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా టీస్ ఈ ఈ-327 పనిచేస్తుందన్నారు. ఐ ఎన్ టి యు సి సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించు కుంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి మధు, నాయకులు యాకూబ్, ధరావత్ సికిందర్, నాగరాజు, సునీల్, రవికుమార్, బోజాలు, నరసయ్య, జహంగీర్, ఖాజాబీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి దర్శనముకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**- కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**





**ధర్మపురి అక్టోబర్ 26, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం దర్శనమునకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శనివారం ధర్మపురి పుణ్య తీర్థ క్షేత్రం అయిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, గోదావరి స్నానము చేయు భక్తులకు మెరుగైన వసతులు, 60 గదుల ధర్మశాల నిర్మాణం, కె. ఎన్ . ఆర్, షాపింగ్ కాంప్లెక్స్ ను, పుట్ట బంగారము, నాగమయ్య దేవాలయ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు కలెక్టర్ దేవస్థాన కార్యాలయంలో జరుగుతున్న పనుల విషయంలో దేవాదాయశాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశంలో అన్ని పనులను గడువులోపు పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. అదే విధంగా ఆలయంలో వివిధ నిర్మాణ పనులకు 50 కోట్లకు ఎస్టిమేట్స్ వేయించి ఇచ్చినట్లయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఎటువంటి ఆలస్యం లేకుండా అభివృద్ధి పనులకు తయారు చేసి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సూచించారు. ముఖ్యంగా గోదావరి తీరంలో అత్యవసరంగా భక్తులు సేద తీరుటకు శాశ్వతంగా డార్మెటరీ హాల్స్, భక్తుల సౌకర్యార్థం బట్టలు మార్చుకొను గదులు, మరియు షవర్స్ ఏర్పాటు చేయుటకు సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కలెక్టర్ దర్శనం చేసుకున్నారు. మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో రివ్యూ మీటింగ్ తీసుకొని పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మెట్పల్లి ఆర్డీవో, ఎమ్మార్వో, దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత జమ్మికుంటకు తొలిసారి ఓ ప్రైవేటు ఫంక్షన్ కు హాజరు కాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం వర్ధిల్లాలని, ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, ధర్మారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, నాయకులు ఆకుల నారాయణ ,కామిశెట్టి మల్లయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి విష్ణు, మధు, రమేష్ ,తిరుపతి, ఉపేందర్, సతీష్, సురేష్, కుమార్, ఏ బూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కలపల్లిలో ఎయిడ్స్ పై అవగాహన



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి లో ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల అనుసారం గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఐసిటిసి ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి అండ్ ఐ హెచ్ సి క్యాంపెయిన్ ములకలపల్లి లో అంగన్వాడీ కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐ సి టి సి కౌన్సిలర్ కట్కూరి శంకర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఏ విధంగా వ్యాపిస్తుంది దాని నివారణ మార్గాలు ఏమిటో మరియు ఎస్ టి ఐ ఆర్ టి ఐ, టిబి ఏ విధంగా వ్యాపిస్తుందో వివరిస్తూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి గురించి తెలుసుకొని స్వచ్ఛందంగా రక్తపరీక్షలు చేయించుకోవాలని వివరించడం జరిగింది, అదేవిధంగా జూలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ సింధుజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఐసిటిసి లో స్వచ్ఛందంగా హెచ్ఐవి ఎయిడ్స్ పరీక్షలు చేయించుకొని హెచ్ఐవి సోకిన వారు ఏఆర్టి మందులను ప్రతినెల వాడుతూ ప్రతి ఒక్క ప్రెగ్నెన్సీ కూడా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించడం జరిగింది, ఇందులో అంగన్వాడి టీచర్ బి స్వప్న రాణి, ఆశ రాజేశ్వరి, ఐ సి టి సి సిబ్బంది ఎల్ టి శ్రీనివాస్, లింక్ వర్కర్ కోఆర్డినేటర్ దివ్య గ్రామ ప్రజలు ఏఎన్ఎం పాల్గొనడం జరిగింది.

# మైత్రి చానల్ యాజమాన్యం పై చర్యలు

## తీసుకోవాలని దళిత సంఘ నాయకుల ఫిర్యాదు



**మానకొండూర్, (ది క్రైం న్యూస్ ):** మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ఆరోపణలు, అవాస్తవ కథనాలను ప్రసారం చేస్తున్న మైత్రీ ఛానెల్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై కావాలనే పథకం ప్రకారం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తుండగా కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి మైత్రీ ఛానెల్ ను నిర్వహిస్తున్న యజమాని కొత్త జయపాల్ రెడ్డి ఈ విషయాన్ని అవకాశంగా తీసుకొని ఎమ్మెల్యే కవ్వంపల్లితో తనకు ఉన్న రాజకీయ పరమైన విభేదాలను దృష్టిలో పెట్టుకొని మానకొండూర్ నియోజకవర్గంలోనే కాక బయటి జిల్లాల్లో జరిగిన సంఘటనలకు సైతం ఎమ్మెల్యే కవ్వంపల్లికి సంభందం ఉన్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రతిష్టను దెబ్బతీసేలా ఉద్దేశపూర్వకంగా తాన చానల్ లో తప్పుడు కథనాలను ప్రసారం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఎవరైనా తప్పుడు పనులు చేస్తే చట్టప్రకారం శిక్షణ అనుభవించాల్సిందేనని, అది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైనా, ఇతర పార్టీలకు చెందిన వారైనా ఒకటేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండకూడదన్నారు. ఇటీవల మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన ఓ కార్యకర్త తప్పుడు పనికి పాల్పడినట్టుగా ఆరోపణలు రాగా, దాన్ని ఎమ్మెల్యే కు ఆపాదిస్తూ తప్పుడు కథనాలను మైత్రీ చానెల్ లో ప్రసారం చేశారని, అలాగే వరంగల్ జిల్లాలో సీఐ రవికుమార్ అనైతిక చర్యలకు పాల్పడ్డారనే అభియోగంపై అక్కడి పోలీసు కేసు నమోదు చేసి విచారణ జరుపుతుండగా, సదరు సీఐ రవికుమార్ తో మానకొండూర్ ఎమ్మెల్యే కు ఎటువంటి పరిచయం,సంబంధాలు లేనప్పటికీ సిఐ రవికుమార్ చేసిన తప్పిదాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో ముడిపెట్టి మసిబూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేశారని నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విధంగా మైత్రీ చానెల్ లో తప్పుడు కథనాలు ప్రసారం చేయడం వల్ల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గౌరవానికి, ప్రతిష్టకు భంగం వాటిల్లుతోందని,ఈ తప్పుడు కథనాలు చూసి కవ్వంపల్లి కుటుంబ సభ్యులు కూడా ఆవేదనకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని దళితుల అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ త్రికరణ శుద్ధిగా కృషి చేస్తున్నారని, అందులో భాగంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తూ విలువలకు కట్టుబడి ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అవమానించే రీతిలో తప్పుడు ఆరోపణలు, తప్పుడు కథనాలతో వారి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లిపై బట్ట కాల్చి మీద వేసే చందంగా వ్యవహరిస్తూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్న మైత్రి చానల్ యజమాని కొత్త జయపాల్ రెడ్డి తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్న మైత్రీ ఛానెల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు ఎస్సీ,ఎస్టీ కమిషన్ ను కోరగా, చైర్మన్ బక్కి వెంకటయ్య సానుకూలంగా స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చినట్టు దళిత నాయకులు తెలిపారు. దళిత నాయకులు అలువాల కోటి, సముద్రాల లక్ష్మణ్, రెడ్డిగాని రాజు, కనుకం అశోక్, మచ్చ రాజేశం, చెలిగంటి సంపత్, జేరిపోతుల రాజు, జేడి శ్యామ్, పొన్నాల చిరంజీవి తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు.పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర, తొర్రూరు,తొర్రూరు పట్టణంలోని అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 60 మంది బాధితులకు మంజూరైన రూ.18 లక్షల 14 వేల రూపాయల చెక్కులను అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని,ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఆకర్షణ పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని అన్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్, నాయకులు తూనం శ్రావణ్ కుమార్,బిక్షం గౌడ్,మనోహర్, నరసింహులు, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

## - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పట్టణంలోని 11 వ వార్డులో రూ.20 లక్షల టీయూఎఫ్ ఐడీసీ నిధులతో నిర్మించనున్న వివేకానంద యువజన సంఘం ఆడిటోరియం నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. స్వామి వివేకానందుని ఆశయాలకు అనుగుణంగా స్థానిక వివేకానంద యువజన సంఘం కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినంద నీయమన్నారు. ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు హనుమాన్ల రాజేందర్ రెడ్డి , ఝాన్సీ రెడ్డి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలు నాందిగా నిలిచాయని, ఆ స్ఫూర్తితోనే రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు మా కుటుంబ నిబద్ధత తెలుసునన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని, ఎక్కడా విమర్శలకు తావు లేదన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, ఏ ఎం సీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, సంఘ మాజీ అధ్యక్షులు వజినెపల్లి అనిల్ కుమార్, కుర్ర శ్రీనివాస్, గట్టు కమలాకర్, ప్రతినిధులు విద్యాల వెంకటరమణ తంగెళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రాంబాబు, అల్లాడి హీరాధర్ , తేరాల సోమన్న, బుద్ధ శేఖర్, అజయ్, కౌన్సిలర్లు బిజ్జల అనిల్, దొంగరి శంకర్, బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తూనం శ్రవణ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు, పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## -ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.తొర్రూరు మండలంలోని అమ్మాపురం, హరిపిరాల గ్రామాల్లోని పెద్దచెరువులలో మత్స్యశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ముదిరాజ్ లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. అమ్మాపురం చెరువులో 50వేలు, హరిపిరాల చెరువులో 1 లక్ష 25 వేల చేప పిల్లలను వదిలినట్టు తెలిపారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి బి.వీరన్న,ఏఎంసి చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్,రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్,ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, విక్రం రెడ్డి,శ్రావణ్ కుమార్,వరప్రసాద్, కిషన్ యాదవ్,చెవిటి సధాకర్,కిషన్ రెడ్డి, జగన్, తోట అశోక్, ముదిరాజ్ సంఘం నాయకులు ముత్తయ్య, దశరథం, సైదులు, శ్రీనివాస్, ఉపేందర్, యాదగిరి, బాలయ్య, లక్ష్మయ్య,సోమయ్య,అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దన్వాడ జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల ఆందోళన

## - మంత్రి శ్రీధర్ బాబు సొంత గ్రామంలో మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం



**కాటారం, (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్జగిరి కమల, విజ్జగిరి మణెమ్మ,పసుల సువర్ణ గత పదిహేడు సంవత్సరాల నుండి పాఠశాల లో చదువు కుంటున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు.మధ్యాహ్న భోజన పథకం ప్రారంభంలో చాలించాలని వేతనంకు భవిష్యత్తులో జీతాలు పెరుగుతాయి అనే ఆశతో వంట చేసి పెట్టారు.కాని ఇటీవల మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు మూడు వేల రూపాయలు ప్రభుత్వం పెంచింది.గతంలో వీరికి వెయ్యి రూపాయలు ఉండేది.ఇదే అదనుగా భావించి స్థానిక ఆరెల్లి శిరీష ఐకెపి వివో మరియు సిఎ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న విజ్జగిరి కమల, విజ్జగిరి మణెమ్మ ,పసుల సువర్ణ లను అకారణంగా తొలగించి సిఎ కు అనుకూలంగా ఉన్న చల్ల రాజవ్వ ను నియమించారు.ఇదేమిటని గతంలో పనిచేసిన కార్మికులు శిరీష ను అడుగగా మంత్రి శ్రీధర్ బాబు నుండి చల్లా రాజవ్వ లెటర్ తీసుకొచ్చిందని అందుకే ఆమెను నియమించామని తెలిపారు. ఈ విషయం పై స్థానిక ఐకెపి ఎపియం ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఐకెపి ఉద్యోగులకు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల కు ఏలాంటి సంబంధం లేదని, వారిని మండల విద్యాధికారి మాత్రమే నియమిస్తారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సొంత గ్రామంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల కు రాజకీయ రంగు పులిమి వారిని తొలగించడం హేయమైన చర్య అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ హాజరై విధుల నుండి తొలగించిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిహేడు సంవత్సరాల నుండి చాలిచాలని వేతనం తో పని చేసిన వారిని అకారణంగా సిఎ ఆరెల్లి శిరీష తొలగించడం అత్యంత దారుణమైన చర్య అని, వెంటనే వారిని సంబదిత అధికారులు భేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిఐటియు పక్షాన జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల కోసం ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్, మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘం జిల్లా అధ్యక్షులు కాల్వ పెల్లి శారద, జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర వెంకటమ్మ,కాటారం మండల అధ్యక్షులు మారుపాక రజిత, కార్యదర్శి వేనువంక స్వరూప, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయకంగా ఆక్వా సాగు

## త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

**భీమవరం, అక్టోబర్26, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో ఆక్వా సాగు లాభదాయకంగా ఉందని, ఇక్కడి రైతులు వినూత్న పద్ధతుల్లో చేపలు, రొయ్యలు, ఇతర ఆక్వా ఉత్పత్తులను పెంచుతున్న తీరు అభినందనీయమని త్రిపుర రాష్ట్ర గవర్నర్నల్లుఇంద్రసేనారెడ్డి అన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఆయన శనివారం పర్యటించారు. తొలుత ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం గోపీనాథపట్నంలో ఆక్వా ఉత్పత్తుల స్టాల్స్ను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో గవర్నర్ మాట్లాడుతూ త్రిపురలో అంతా కొండ ప్రాంతం కావడంతో చిన్న చిన్ని గుంతల్లో చేపల సాగు ఉందన్నారు. ఎపిలో వలే పెద్ద చెరువుల్లో చేపలు, రొయ్యల సాగు అక్కడ సాధ్యం కాదని తెలిపారు. త్రిపుర రైతులను ఆంధ్రా తీసుకుచ్చి మరింత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. అనంతరం భీమవరం బయల్దేరి వెళ్లారు. అక్కడ భారతీయ విద్యాభవన్స్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో కులమతాలకు అతీతంగా 40 ఏళ్ల నుంచి భారతీయ విద్యాభవన్స్ అందిస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. కంప్యూటర్ నేర్చుకున్నంత మాత్రాన ప్రయోజనం ఉండదని, ప్రతి విషయాన్నీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా తెలుసుకుని అప్పుడు కంప్యూటర్ అప్లికేషన్ చేయడం మంచి ఫలితాన్ని ఇస్తుందన్నారు. అనంతరం గవర్నర్ను భారతీయ విద్యాభవన్స్ యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమాల్లో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, భారతీయ విద్యాభవన్స్ చై?ర్మన్ విశ్వనాథ్రాజు, అచ్యుతరామరాజు, అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సమ్మేళనాలు

## - 12 శాతం రిజర్వేషన్ అంతిమ లక్ష్యం - మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రం లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకై మాదిగ జేఏసీ ని ఏర్పాటు చేసి తెలంగాణ లో గత 12సంవత్సరాలనుండి ఉద్యమిస్తున్నామని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. శనివారం వేల్పుల మురళి అధ్యక్షుతన వైరా 14 వ వార్డ్ ఇందిరానగర్ కాలని లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ,ముప్పై ఏండ్ల మాదిగ ఉద్యమం సుప్రీం కోర్టు తీర్పు తో ఒక రకంగా అంతిమ దశ కు చేరిందని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ లను జిల్లా ను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేపట్టాలని అప్పుడే మాదిగలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మూస విధానం తో ఉద్యమాలు చేయొద్దని జాతి ప్రయోజనం ముఖ్యం అని తెలిపారు. మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని, జిల్లా ను యూనిట్ గా చేసి వర్గీకరణ చేయాలానే డిమాండ్స్ తో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సమ్మేళనాలు నిర్వహిస్తూ మాదిగల్లో 12% రిజర్వేషన్, జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ పట్ల అవగాహనా కలిగిస్తూ ఈ విషయాల పై మాదిగలను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని రాష్ట్రం లో బలమైన ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. వర్గీకరణ విషయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల మాదిగలకు సంపూర్ణ విశ్వాసం ఉందని ఈసందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వక్కల గడ్డ సోమచంద్రశేఖర్, మాదిగ జేఏసీ రాష్ట్ర



కన్వీనర్ కొడారి ధీరన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మాట్టే గురుమూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు, నాయకులు దేవరకొండ నరేష్, నక్క మహేష్,ఆదూరి ప్రేమ్ కుమార్, కాకాటి నరసింహారావు, పమ్మి దాసు, కుక్కల నాగభూషణం, చాట్ల దానియేలు, మోదుగు సురేష్, దేవరపల్లి కాంతారావు, పమ్మి రాజు, పింగళి చలపతి, మమ్మీ సాయి, పిడియాల నరేష్, మోదుగు కృష్ణ, మోదుగు నాగరాజు, కర్ల గంటి శ్రీహరి, మోదుగు సుధాకర్, మోదుగు శీను, పెద్ద ఎత్తున కాలనీ మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటలో నిర్లక్ష్యం

## - యాజమాన్యం సత్వరమే చర్యలు తీసుకొని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి
## - సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్(ఆర్జిఎఫ్)ద్వార అందించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలి
## - బిఎంఎస్ కార్మిక సంఘ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగుండం ఆర్ జి త్రీ ఏరియా సెంటినరీ కాలనీ సింగరేణి కార్మికులకు మూడు రోజులకు ఒకసారి త్రాగునీరు కలుషితమైన నీరును అందిస్తున్నారని కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం చూడవలసిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై, ఉన్నదని రామగుండం ఏరియా-త్రీ జనరల్ మేనేజర్ కార్యాలయం డీజిఎం పర్సనల్ కి బిఎంఎస్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మెమోరాండం అందజేశారు. అనంతరం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు మాట్లాడుతూ రామగుండం ఏరియా-త్రీ సెంటినరీ కాలనీ సింగరేణి కార్మికులకు మూడు రోజులకు ఒకసారి త్రాగునీరు కలుషితమైన నీరును అందిస్తున్నారని కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం చూడవలసిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై, ఉన్నదని త్రాగునీరు అందించుటలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యం కార్మికుల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించడం సరియైన విధానం కాదని వెంటనే తగు చర్యలు తీసుకొని స్వచ్ఛమైన త్రాగునీరు సెంటినరీ కాలనీ ప్రతీ కార్మికుని కుటుంబానికి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ద్వారా అందించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం యూనియన్ కృషి చేస్తుందని, ప్రతి డిమాండ్ ను సత్వరమే పరిష్కరించుటకు సత్వరమే చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ద్వారా తక్షణమే అందించుటకు చర్యలు తీసుకోవాలని కలుషితమైన త్రాగునీరు ద్వారా అనేకమైన దీర్ఘకాలిక రోగాల బారిన సింగరేణి కార్మికులు పడుతున్నారని సింగరేణి సంస్థ మినీ రత్న మహారత్న నవరత్న కంపెనీలలో ఒక రత్నం కంపెనీగా పేరొందిన సంస్థలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ జాతీయ సంపదలో సైనిక పాత్ర పోషిస్తూ ఈ రాష్ట్రానికి దేశానికి వెలుగులు నింపుతున్న సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటలో నిర్లక్ష్యం వహిస్తూ కార్మిక కుటుంబ సభ్యులను రోగాల బారిన విధంగా యాజమాన్యం చర్యలను తీవ్రంగా ఖండిస్తూ వత్తాసు పలుకుతున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఖరి సింగరేణి కార్మికులు ప్రశ్నించాలని కోరారు. రామగుండం ఏరియా-త్రీ యాజమాన్యం సత్వరమే చర్యలు తీసుకొని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని డిమాండ్ చేసినారు పాల్గొన్న నాయకుల ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్,రౌతు రమేష్ ఏరియా కార్యదర్శి, గోగుల విద్యాసాగర్, మామిడి స్వామి, గట్టు శ్రీనివాస్, జానీ మియా, మద్రి సంతోష్, పాక కృష్ణ, వల్లెపు సురేష్,దాడి కుమార్, కందుల మహేష్, మినుగు సంతోష్, రాసమల్ల సాగర్, బిమరి సంతోష్, అంకటి వెంకట సాయి, పొనగంటి సురేందర్, జక్కుల నాగరాజు, దాసరి కోటేశ్వరరావు, రంగు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులోను మంథని జెఎన్టియుహెచ్ కళాశాలకు సింగరేణి సహకారం

## - ఆర్జి-త్రీ ఏరియా జిఎం ఎన్ సుధాకర్ రావు

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** ఇంజనీరింగ్ విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని అతని వలే పేరు ప్రఖ్యాతలు సాధించాలని జెఎన్టియుహెచ్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వర్రావ్ పిలుపునిచ్చారు. మంథని జెఎన్టియుహెచ్ యూనివర్శిటీ మంథని కళాశాలలో శనివారం రాత్రి జరిగిన ఫ్రెషర్స్ డే కళాశాల ప్రిన్సిపల్ చేరుకు శ్రీధర్రెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్రావ్, విశిష్ట అతిథిగా సింగరేణి సంస్థ ఆర్జి-త్రీ ఏరియా జిఎం ఎన్ సుధాకర్ రావు హాజరై ప్రసంగించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ మంథని కళాశాల ప్రాంగణం చాలా ప్రశాంతంగా ఉందని, మౌలిక వనతులు సైతం చక్కగా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఇంజనీర్లుగా తయారు కావాలన్నారు. విదేశాల్లో పోలిస్తే భారతదేశంలో చక్కటి సాంప్రదాయ విద్యావకాశాలు ఉన్నాయన్నారు. ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకునే వాతావరణం ఉందన్నారు. అధ్యాపకులు చెప్పే బోధనలను చక్కగా స్వీకరించి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. జీఎం సుధాకరరావ్ మాట్లాడుతూ విషయ పరిజ్ఞానంపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ప్రాక్టికల్ విషయ పరిజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. మంథని కళాశాలకు సింగరేణి సహకారం భవిష్యత్తులోను ఉంటుందన్నారు. అతిథులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డిఇఇ నతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, రిజిస్ట్రార్ పిఏ భాస్కర్, కళాశాల అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# పి ఆర్ టి యు ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు





**ధర్మారం, అక్టోబర్ 26 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల పిఆర్టియుటిఎస్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ధ్యక్షులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని పాఠశాలల్లో ఓటరు నమోదు దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను పి ఆర్ యు టి ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దేవి రమేష్, పి ఆర్ టి యు జిల్లా నాయకులు కోట శశిధర్, ముద్దసాని సతీష్ అయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు రద్దుచేయండి

## ప్రజలపై భారం మోపితే సహించం
## విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ




**విజయవాడ, అక్టోబర్26, (ది క్రైమ్ న్యూస్):** సర్దుబాటు చార్జీల ఆదేశాలను రద్దు చేయండి. స్మార్ట్ మీటర్లను ఆపండి అంటూ ? శనివారం విజయవాడ ధర్నా చౌక్ లోని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం విజయవాడ నగర కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రూ.6072 కోట్ల రూపాయల విద్యుత్ సర్దుబాటు చార్జీలు మోపే ఆదేశాలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. విద్యుత్ నియంత్రణ మండలి ఆదేశాల కాపీలను దగ్ధం చేశారు. విద్యుత్ భారాలకు నిరసనగా కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ మాట్లాడుతూ ?. నాలుగు నెలల్లో సూపర్ సిక్స్, ఇతర హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం భారాలను మోపటంలో మాత్రం ముందున్నదన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, భారాలు తగ్గిస్తామని మాట ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వాగ్దాన భంగానికి పాల్పడిందని, నమ్మకద్రోహం చేసిందని నిప్పులుచెరిగారు. రూ.6072 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజల నెత్తిన వేసిందని, మరో 11 వేల కోట్ల రూపాయలు పైగా భారం మోపటానికి సిద్ధమవుతున్నదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విద్యుత్ ఇతర రూపాల్లో ప్రజల నెత్తిన భారాలు మోపిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారని గుర్తు చేశారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం కూడా భారాలు మోపే దారిలోనే ప్రయాణించటం శోచనీయమన్నారు. బడా కంపెనీలకు దోచిపెట్టి భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన వైసీపీ ప్రభుత్వం అక్రమాలపై విచారణ చేసి శిక్షించాల్సింది పోయి, ఆ భారాలకు తెలుగుదేశం కూటమి ఆమోద ముద్రవేసి ప్రజలపైకి సర్దుబాటు చార్జీల పేరుతో నెట్టివేయటం దారుణమన్నారు. హిందూజా, అదాని, శిరిడీసాయి ఎలక్ట్రికల్, తదితర కంపెనీలకు బిజెపి, వైసీపీలు గతంలో దాసోహం అన్నాయని గుర్తు చేశారు. ఆ దోపిడీని అరికట్టాల్సిన తెలుగుదేశం కూటమి కార్పొరేట్ కంపెనీల దోపిడీని కొనసాగించడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వ పాపాలను అరికట్టాల్సింది పోయి, ప్రజలకు శాపాలుగా మార్చుతున్న చంద్రబాబు ప్రభుత్వ వైఖరి అమానుషమన్నారు. 2022 -23 సంవత్సరంలో వినియోగించుకున్న విద్యుత్ కు నేడు ఒక్కొక్క యూనిట్ కు అదనంగా 85 పైసలు భారం మోపి, 2024 నవంబర్ నుండి 2026 జనవరి వరకు 15 నెలల పాటు వసూలు చేయాలని నిర్ణయించడం అక్రమమని మండిపడ్డారు. మరోవైపు వ్యవసాయం పంపుసెట్లకు మీటర్లను, గఅహాలకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను గతంలో వ్యతిరేకించిన తెలుగుదేశం కూటమి నేడు మీటర్లు బిగించడానికి పూనుకోవడం మోసపూరితమన్నారు. అదానీ, శిరిడీసాయి తదితర కంపెనీలకు చంద్రబాబు సర్కార్ కూడా దాసోహం అంటున్నదని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వానికి, నేడున్న తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వానికి ఈ విషయంలో ఏ తేడా కనపడటం లేదని చెప్పారు. ఇప్పటికే రెండు రకాల ట్రూ అప్, సర్దుబాటు చార్జీలను వసూలు చేస్తున్నారనీ, మరో సర్దుబాటు చార్జీ తోడు చేయటం ప్రజలను పీల్చి పిప్పి చేయటమే అవుతుందని అన్నారు. ఒక్కొక్క యూనిట్ కి అన్ని రకాల సర్దుబాటు చార్జీలు కలిసి రెండు రూపాయల వరకు వసూలు చేయటం దారుణమన్నారు. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు అధికమవుతున్నాయని చెప్పారు. బడా కంపెనీల దోపిడి, పాలకులు, అధికారులు అవినీతి, అసమర్ధ విధానాలే ఈ భారాలకు కారణమన్నారు. దోపిడీని, అవినీతిని అరికట్టి ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాల్సిన తెలుగుదేశం అదే దోపిడీ విధానాలను కొనసాగించడం, మాట తప్పడం తగదు అని అన్నారు. 2000 సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో ప్రజా వ్యతిరేక విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజల ఆగ్రహానికి నాటి తెలుగుదేశం ప్రభుత్వం గురైంది, గద్దె దిగింది అని, వైసీపీ ప్రభుత్వం భారాలపై ప్రజల ఆగ్రహంతో ఓటమి చెందిందని గుర్తు చేశారు. గుణ పాఠాలు నేర్చుకోకుండా చంద్రబాబు ప్రభుత్వం, కేంద్రం అండతో కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవటం క్షంతవ్యం కాదు అని చెప్పారు. విద్యుత్ నియంత్రణ మండలి పేరుతో కూటమి ప్రభుత్వం కపట నాటకం ఆడుతున్నదని, ఈ భారానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యుత్ నియంత్రణ మండలి మోపిన భారాన్ని ప్రభుత్వమే భరిస్తామని ప్రకటించాలని కోరారు. ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు. ఈ భారాలతోనే కొనసాగితే ప్రజల ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం అన్ని వర్గాల ప్రజలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటం సాగిస్తాం, సర్దుబాటు చార్జీలుహాళ రద్దు అయ్యే వరకు ఉద్యమిస్తాం .. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు ఆపే వరకు విరామం లేకుండా పోరాడుతాం .. అని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లంగి అదాని ఇతర కార్పొరేట్ కంపెనీలకు మేలు చేయటానికి విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రమాదకర విధానాలను కొనసాగిస్తే కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు. ఇప్పటికైనా పునరాలోచించండి, భారాలు ఆపండి అని నినదించారు. 6072 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీలహాళఆదేశాలను రద్దు చేయండి. స్మార్ట్ మీటర్లను ఆపండి అని డిమాండ్ చేశారు. నేడు జరిగిన ఈ ఆందోళనలో సిపిఎం నేతలు బోయి సత్యబాబు, బి రమణరావు, పికృష్ణ, కే దుర్గారావు, టి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పాలా..? పసుపు నీళ్లా..?
## ఆరోగ్యానికి ఏది బెటర్.. అసలు విషయం తెలిస్తే..



పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే పసుపును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాస్తాయి.. పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్‌ప్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే, పసుపు ప్రయోజనాలను పొందే విషయానికి వస్తే, రెండు ప్రసిద్ధ ఎంపికలు ఉన్నాయి.. చాలా మంది పసుపు పాలు లేదా పసుపు నీరు.. తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ కూడా ఆరోగ్యానికి మంచిదే.. రెండు పానీయాలు చాలా ప్రయోజనాలను అందిస్తాయి.. అయితే ఏది మంచిది? దేని వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయి అనే విషయాలపై తరచూ సందేహం వ్యక్తమవుతుంటుంది.. పసుపును ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని.. అయితే.. వ్యక్తిగత అవసరాలు.. పానీయాల నుంచి మీరు పొందాలనుకుంటున్న ఆరోగ్య ప్రయోజనాలపై మీ ఎంపిక ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.పసుపు పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. శోథ నిరోధక లక్షణాలు: పసుపులో కర్కుమిన్ ఉంటుంది.. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు పాలు తీసుకోవడం వల్ల కీళ్లనొప్పులు, కీళ్ల వాతం ఇంకా వంటి ఇన్ఫ్లమేటరీ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ బూస్టర్: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇంకా రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఉన్నాయి. పసుపు పాలు క్రమం తప్పకుండా తాగడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. ఇది శరీరం అంటువ్యాధులు, పలు వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. మెరుగైన జీర్ణక్రియ: పసుపు పిత్త ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. పసుపు పాలు అపానవాయువు, గ్యాస్, అజీర్ణం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.నిద్రను మెరుగుపరుస్తుంది : వెచ్చని పాలు శాంతపరిచే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. పసుపుతో కలిపినప్పుడు, ఇది విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది.. ఇంకా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పసుపు నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు.. నిర్విషీకరణ: పసుపు కాలేయాన్ని శుభ్రపరచడానికి, శరీరంలోని మొత్తం నిర్విషీకరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది.. బరువు నియంత్రణ: జీవక్రియను నియంత్రిస్తుంది. ఇంకా వాపును తగ్గించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆరోగ్యకరమైన చర్మం: పసుపు నీరు తాగడం వల్ల దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వల్ల క్లియర్, గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: పసుపు పాలు వలె, పసుపు నీరు కూడా పిత్త ఉత్పత్తిని పెంచడం, జీర్ణవ్యవస్థలో మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది.

# నాన్‌స్టిక్ పాత్రల్లో వంట చేస్తే ఎంత డేంజరో తెలుసా?
## పాత తరం పద్ధతులే బెటర్




శరీరంలోని పోషకాహార లోపాలను పూరించడం నుంచి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వరకు ఆహారం కీలక పాత్ర వహిస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్' ప్రచురించిన నివేదిక ప్రకారం.. శరీరానికి వచ్చే వ్యాధుల్లో 56 శాతం తప్పుడు ఆహార అలవాట్ల వల్లే వస్తున్నాయట. సమతుల్య ఆహారంపై మార్గదర్శకాలను కూడా ప్రచురించింది. నాన్ స్టిక్ పాత్రల్లో ఆహారం వండడం వల్ల ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆరోగ్యం కోసం మట్టి పాత్రల్లో వండాలని సిఫార్సు చేస్తోంది. అనారోగ్యకరమైన ఆహారం శరీరంలో వివిధ వ్యాధులకు కారణమవుతుంది. అయితే మనం ఏ పాత్రలు వాడుతున్నామో, ఎలా వండుతున్నామో ఓసారి గమనించుకోవాలి. నేటి కాలంలో ప్రతి ఒక్కరి ఇళ్లలో నాన్‌స్టిక్ పాత్రల వినియోగం పెరిగిపోయింది. పాతకాలం నాటి మట్టి పాత్రల వాడకం తగ్గిపోయింది. ఆరోగ్యాన్ని పాడుచేసే నాన్‌స్టిక్ వంటసామాన్లు వంటగది నిండా ఆక్రమించాయి. కానీ నాన్ స్టిక్ పాత్రలను ఉపయోగించకుండా దూరంగా ఉండాలని సూచిస్తోంది. బదులుగా పర్యావరణ అనుకూలమైనది మట్టి కుండలలో వండాలని సిఫార్సు చేస్తుంది. అలాగే ప్రోటీన్ సప్లిమెంట్లకు కూడా దూరంగా ఉండాలని చెబుతోంది. అవి నిర్జలీకరణం, పోషకాల అసమతుల్యతకు కారణమవుతాయట. వీటివల్ల మూత్రపిండాలు కూడా దెబ్బతింటాయని పేర్కొంది. సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టాలని, మట్టిపాత్రల్లో వంట చేయడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని చెబుతోంది. మట్టిపాత్రల్లో వంట చేయడం వల్ల ఏంటీ ప్రయోజనం? తక్కువ నూనె మట్టి పాత్రల్లో రుచిగా వంట చేయొచ్చు. అలాగే ఆహారం సహజ రుచి అలాగే ఉంటుంది. ఆహారంలోని పోషక విలువలు కూడా కోల్పోవు. బదులుగా ఆహారంలో యాసిడ్ పరిమాణం తగ్గుతుంది. మట్టి కుండల్లో వండడం వల్ల కూడా ఆహారంలోకి హానికరమైన రసాయనాలు విడుదల కావు. ఇలాంటి ఆహారం తింటే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. నిజానికి, అధిక ఉష్ణోగ్రతల వద్ద నాన్‌స్టిక్ పాన్‌లలో వండడం వల్ల విషపదార్థాలు విడుదలవుతాయి. ఇది ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణం అవుతుంది. అందుకే మట్టి కుండలలో వండాలని అలాగే స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలలో ఆహారాన్ని తినాలని సిఫార్సు చేస్తోంది. అవి ఇతర లోహ పాత్రల కంటే మన్నికైనవి. పరిశుభ్రమైనవి. పైగా శుభ్రం చేయడం కూడా చాలా సులభం. వంటేకాదు మట్టి లేదా సిరామిక్ పాత్రల్లో ఆహారాన్ని భుజించవచ్చు కూడా.

# అదీ లెక్క.. ఇది తింటే రక్తం పలుచుగా అవుతుంది.. గుండె జబ్బులు పరార్



ఈ మధ్య చిన్న వయసులోనే గుండె జబ్బులు వస్తున్నాయ్.. తక్కువ ఏజ్‌లోనే బీపీ సమస్యలు వెంటాడుతున్నాయ్. ఈ కారణాలతో రక్తం చిక్కబడుతోంది. ఆ రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతుంది. దీంతో రక్త ప్రసరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రక్తం పలుచగా ఉంటేనే..గుండె పంప్ చేసేందుకు ఈజీ అవుతుంది. అందుకే ఈ మధ్య కాలంలో కొంతమంది సమస్యలు ఉన్నా, లేకపోయినా రక్తాన్ని పలుచన చేసే మెడిసిన్ వాడుతున్నారు. గుండె సమస్యలు, హైబీపీ వంటి సమస్యలు ఉన్నవారు.. ఇవి ఒకసారి మొదలెడితే లైఫ్ లాంగ్ వాడాల్సి ఉంటుంది. మీ లైఫ్ స్టైల్ మార్చుకోకపోతే.. జీవితం కాలం ఈ మెడిసిన్ వాడాల్సి ఉంటుంది. ప్రధానంగా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు వినియోగం.. నూనె, నెయ్యి లాంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తం చిక్కగా అవుతుంది. ఆయిల్ లేకుండా, ఉప్పు లేకుండా.. రా ఫుడ్ ఎక్కువ తీసుకోవడం వల్ల రక్తం పలుచగా అవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్, ఈవెనింగ్ ఎక్కువ ఉడకని ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ.. మధ్యాహ్నం ఉడికిన ఫుడ్ తిన్నా అందులో ఉప్పు లేకుండా చూసుకుంటే రక్తం చిక్కబడటం ఆగుతుందని చెబుతున్నారు. ఇలా ఫాలో అయితే నెలా, రెండు నెలల తర్వాత మెడిసిన్ మానిసేనా ఇబ్బంది ఉండదని ప్రకృతి వైద్యులు మంతెన చెబుతున్నారు. ఎప్పుడైనా పండక్కి, పబ్బానికి ఉప్పు ఉన్న ఆహారం తింటే పర్లేదు కానీ.. రోజూ ఉప్పు తగినంత వేసిన ఆహారం తింటే తిప్పలు తప్పవంటున్నారు. మనిషి ఆరోగ్య వ్యవస్థను పాడు చేయడానికి ఉప్పే ప్రధాన కారణమని ఆయన అంటున్నారు. మనం తినే ఆహారమే మన హెల్త్‌ను డిపెండ్ చేస్తుందని చెబుతున్నారు.

# ఇలా చేస్తే.. పాడైపోయిన లివర్ ఒక్క దెబ్బతో శుభ్రం అవుతుంది..



మన శరీరంలో అన్నింటికంటే ఎక్కువ బాధ్యతలు నిర్వర్తించే అవయవం లివర్. మనం తినే ఎరువులు, పురుగు మందులు, కార్బైడ్ దోషాలు, మనం మింగిన మందుల్లో ఉండే కెమికల్ దోషాల్ని క్లీన్ చేసేది లివర్.అలానే వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్‌ని క్లియర్ చేసేది లివర్. అలాగే మన శరీరంలోని వివిధ రకాల టక్సిన్లను బ్రేక్ డౌన్ చేసి బయటకు పంపేది లివర్. ఇంకా ఎన్నో పనులు చేసే లివర్‌ను ఈ మధ్య ఇబ్బంది పెడుతున్న పెద్ద సమస్య ఫ్యాటీ లివర్. అలానే లివర్ సాగిపోవడం, గట్టిపడిపోవడం వంటి కేసులు కూడా చూస్తున్నాం. అలానే లివర్ సిర్రోసిస్ సమస్యలు కూడా ఈ మధ్య ఎక్కువగా వింటున్నాం. అవసరానికి మించి నూనె పదార్థాలు, కొవ్వు పదార్థాలు ఎక్కువ తినడం వల్ల లివర్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని.. ప్రకృతి వైద్యులు మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు. లివర్‌ను రక్షించిండానికి మెడిసిన్స్ కూడా పెద్దగా ఉపయోగపడవని ఆయన చెప్పారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడమే లివర్‌కు మెడిసిన్ అని చెప్పారు. లివర్‌కు సూక్ష్మ పోషకాలు కావాలని.. అవి వండిన ఆహారాల్లో ఉండవని మంతెన చెబుతున్నారు. రోజులో 60 శాతం అయినా ఉడకని ఆహారం తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల విటమిన్స్, మినరల్స్ అందుతాయంటున్నారు. మధ్యాహ్నం మాత్రమే ఉడికిన ఆహారం తీసుకుని.. మార్నింగ్, ఈవెనింగ్.. జ్యూసులు, మొలకెత్తిన గింజలు, పండ్లు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇవి మీ లివర్‌ను తిరిగి హెల్దీ చేయడంలో సాయపడతాయంటున్నారు. అలానే సాయత్రం 7 లోపు డిన్నర్ కంప్లీట్ చేయడం వల్ల లివర్ తనను తాను రికవర్ చేసుకుంటుందని మంతెన చెబుతున్నారు.

# ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా.? ఇది తప్పక తెలుసుకోండి.!



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆసమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే..వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు. అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈసమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి..పైవార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.


# వార్నీ వెల్లుల్లి తొక్కలకు ఇంతుందా..? తెలిస్తే.. ఇకపై భద్రంగా దాచుకోవాల్సిందే..!



వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాని తొలగించిడంలో ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ చర్మానికి ఎంతో మేలు చేకూరుస్తాయి. ఈ పొట్టును పేస్ట్‌లా తయారు చేసి దాంట్లో కాస్త నీళ్లు కలిసి వాడుకోవాలి. దీనిని దురద, పింపుల్స్ ఉన్నచోట రాసుకుంటే మంచి ఫలితం లభిస్తుంది. అలాగే అనారోగ్య సమస్యల బారిన పడకుండా రక్షిస్తుంది. ఇతర దీర్ఘకాలిక వ్యాధులను కూడా తొలగిస్తుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టండి. తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొచెం నీళు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. పాదాల వాపును తగ్గించడానికి మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# షుగర్ లెవల్స్ రోజరోజుకూ పెరిగిపోతున్నాయా.. ఇలాచేస్తే కంట్రోల్ అవ్వడం ఖాయం!

ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. కొత్త కొత్త సమస్యలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో ఎక్కువగా అందరూ ఇబ్బంది పడే సమస్యల్లో డయాబెటీస్ కూడా ఒకటి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. డయాబెటీస్ ఉన్నవారు ఖచ్చితంగా కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ వ్యాధి రోజురోజుకూ ముదిరి.. ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. డయాబెటీస్‌కు ఇంకా సరైన మెడిసిన్ రాలేదు. కేవలం కొన్ని రకాల జాగ్రత్తలతో మాత్రమే నియంత్రణ చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను మీ డైట్‌లో చేర్చుకుంటే.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. మధుమేహాన్ని కంట్రోల్ చేసే ఆహారాల్లో పెరుగు కూడా ఒకటి. పెరుగు అనేది ఎంతో ఆరోగ్యకరమైనది. సరిగ్గా వాడుకుంటే పెరుగుతో ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. పెరుగులో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయి. మరి ఇంత ఆరోగ్యకరమైన పెరుగుతో డయాబెటీస్‌ను ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగుతో షుగర్ కంట్రోల్.. పెరుగు శరీరానికి రక్షణ కవచంలా పని చేస్తుంది. చాలా మంది పెరుగును అన్నంతో కలిపి తింటారు. అలా కాకుండా.. డయాబెటీస్‌తో ఉన్నవారైనా, లేనివారైనా.. ప్రతిరోజూ ఒక కప్పు పెరుగును తినడం వల్ల డయాబెటీస్ బారిన పడకుండా ఉంటారు. ఉన్నవారు కూడా నెల రోజుల్లో తగ్గించుకోవచ్చని నిపుణులు వెల్లడించారు. ఇటీవల చేసిన కొన్ని అధ్యయనాల్లో ఈ విషయం బయట పడింది. కాబట్టి మీరు కూడా షుగర్ వ్యాధితో బాధ పడేవారు అయితే పైన చెప్పిన విధంగా ఫాలో అయి.. డయాబెటీస్‌ను కంట్రోల్ చేసుకోండి. పెరుగు తినడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి. పెరుగుతో ఇతర బెనిఫిట్స్: 1. పెరుగును తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు, ముడతలు, మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అలాగే జుట్టు కూడా బలంగా, దృఢంగా ఉంటుంది. 2. నిత్యం పెరుగును తీసుకుంటే రక్తపోటు కంట్రోల్ అవుతుంది. అలాగే గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. 3. పెరుగును తీసుకోవడం వల్ల అన్ని రకాల పొట్ట సమస్యలు దూరం అవుతాయి. దీంతో మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. 4. నిత్యం పెరుగు తీసుకోవడం వల్ల వెయిట్ లాస్ అవుతారు. పెరుగులో ఫైబర్ కారణంగా.. కొద్దిగా తిన్నా కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. కాబట్టి ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. 5. అదే విధంగా శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పెరుగు తింటే తక్షణమే శక్తి అంది.. అలసట, నీరసం దూరం అవుతాయి.




# సాయి ధరమ్ తేజ కేరీర్‌లో బిగ్ ప్రాజెక్టు

విరూపాక్ష వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటిస్తోన్న కొత్త చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాను హనుమాన్ వంటి భారీ చిత్రాన్ని అందించిన నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా.. ప్రపంచ రికార్డులను బద్దలుకొట్టిన ఓ హాలీవుడ్ సినిమా రీమేక్ అని తెలుస్తోంది. ఇంతకీ ఆ మూవీ ఏంటి.. తేజ్ ఏమన్నాడంటే.. ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు 'జాక్ సిండర్' దర్శకత్వం వహించిన సినిమా '300'. యుద్ధం నేపథ్యంలో యుద్ధవీరుల సాహసాల కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచ సినిమా చరిత్రలో సరికొత్త అధ్యాయం. 2006లో రిలీజైన ఈ సినిమాని ఇండియాలోని అన్ని భాషల్లో ఫ్రీమేక్ చేశారు. తాజాగా తెరకెక్కనున్న సాయి ధరమ్ తేజ్ సినిమా కూడా అదే అని వార్తల్లొచ్చాయి. దీనిపై హీరో తేజ్ స్పందిస్తూ.. 300 సినిమా నుండి ఇన్‌స్పైర్ చెందే ఈ సినిమాని రూపొందిస్తున్నా మన్నారు. తేజ్ కెరీర్‌లోనే ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాని 120-130 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు సమాచారం.

# బాడీ షేమింగ్‌పై మండిపడ్డ అలియాభట్

బాడీ షేమింగ్ ఫిల్మ్ ఇండస్ట్రీకి కొత్తేమీ కాదు. తరచూ ఎవరో ఒకరి మీద బాడీ షేమింగ్ కామెంట్స్ వస్తూనే ఉంటాయి. తాజాగా బాలీవుడ్ క్యూటీ ఆలియాభట్ ఈ సమస్యను ఎదుర్కొంటోంది. ఆమెకు కాస్మొటిక్ సర్జరీ ఫెయిల్ అయిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ మధ్యన ఆమె నవ్వితే మూతి వంకర పోతుందని కొన్ని కామెంట్లు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఆమె మాట్లాడుతున్నప్పుడు కూడా ముఖం తేడాగా కనిపిస్తోందని కొంతమంది విమర్శలు చేస్తున్నారు. సోషల్ వీడియాలో తనను ట్రోల్ చేస్తున్న వారిపై ఆలియా మండిపడ్డారు. తన లుక్స్ గురించి కామెంట్ చేస్తున్న వారి కోసం ఆలియా ఓ పోస్ట్ పెట్టింది. "కాస్మెటిక్ కరెక్షన్ లేదా సర్జరీ చేయించుకునే ఎవరి గురించి మాట్లాడను, జడ్జ్ చేయను. మీ శరీరం, మీ ఇష్టం. కానీ దీనిపై నడుస్తున్న ట్రోలింగ్ హాస్యాస్పదంగా ఉంది. నేను చేయించుకున్న బొటాక్స్ ఫెయిల్ అయిందంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి. మీ అభిప్రాయం ప్రకారం, నేను వంకరగా నవ్వుతాను, మాట్లాడినప్పుడు వింతగా ఉంటాను. నా ముఖం ఒకవైపు పక్షవాతానికి గురైందని మాట్లాడుతున్నారు. ఎలాంటి ఆధారాల్లేకుండా ఇలాంటి వీడియోలు ఎలా చేస్తారు. ఇలాంటి కామెంట్స్ చేసేటప్పుడు దానికి వెనక ఏముంది. అసలేం జరిగింది అన్నది తెలుసుకోరా? ప్రతి వ్యక్తికి కొన్ని ఇష్టాలు, నిర్ణయాలు, సొంత ఛాయిస్‌లు ఉంటాయి. వాళ్లకు నచ్చినట్లు జీవితాన్ని సాగిస్తుంటారు. వాళ్ల వ్యక్తిగత జీవితంలోకి వెళ్లి భూతద్దం పెట్టి చూడటం 100 శాతం తప్పే. ఇతరుల వ్యక్తిగత జీవితాల గురించి మీకు ఎందుకు? అంటూ మండిపడింది. తాజాగా ఆమె నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అంతంత మాత్రంగా ప్రేక్షకాదరణ పొందింది.







# విడాకులు తీసుకున్న వ్యక్తితో నాని హీరోయిన్ నిశ్చితార్థం

## ఆ ఫొటోలు షూటింగ్‌లో భాగమే

తమిళనాడులో జయం రవికి మంచి క్రేజ్ ఉంది. జయం రవి నుంచి సినిమా వస్తుందంటే మినిమమ్ గ్యారెంటీ ఉంటుందనే విధంగా ఆయన పేరు సంపాదించుకున్నారు. అయితే జయం రవి వైవాహిక జీవితం గురించి గత కొద్ది రోజులుగా అనేక రూమర్స్ వైరల్ అయ్యాయి. జయం రవి ఆర్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే వీరిద్దరి మధ్య అభిప్రాయభేదాలు రావడంతో విడిపోవాలని చూస్తున్నారని,విడాకుల కోసం కోర్టును కూడా ఆశ్రయించినట్లు పుకార్లు వచ్చాయి. ఈ పుకార్లను నిజం చేస్తూ ఈ జంట విడాకులు తీసుకున్నారు. అధికారికంగా తాము విడిపోతున్నట్టు జయం రవి తెలిపారు. అయితే విడాకుల గురించి తనని సంప్రదించకుండానే ప్రకటించారని జయం రవి భార్య ఆర్తి ఆవేదన వ్యక్తం చేసింది. జయం రవి ఆర్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు.

అయితే భార్య నుంచి విడాకులు తీసుకుని పది రోజులు కూడా కాకుండానే జయం రవి మరో అమ్మాయితో క్లోజ్‌గా మూవ్ అవుతూ కనిపించారు. జయం రవి కేనిషా ఫ్రాన్సిస్ అనే సింగర్‌తో రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారని రూమర్స్ తెర మీదకు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో జయం రవి, హీరోయిన్ ప్రియాంక మోహన్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు పెళ్లి దుస్తుల్లో కనిపించారు. దీంతో జయం రవి , ప్రియాంక మోహన్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్టు ప్రచారం జరిగింది. విడాకులు తీసుకున్న అతను తప్ప పెళ్లి చేసుకోవడానికి వేరే వ్యక్తి దొరకలేదా? అంటూ నెటిజన్లు ప్రియాంక మోహన్‌పై మండిపడ్డారు. జయం రవితో పెళ్లి వార్తలపై ప్రియాంక మోహన్ స్పందించారు. జయం రవి, నేను 'బ్రదర్' అనే సినిమాలో నటిస్తున్నాము. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఈవెంట్ పెట్టి చిత్రబృందం మా ఇద్దరికి సంబంధించిన ఒక ఫొటో విడుదల చేశారు. అందులో మేమిద్దరం మెడలో పూల దండలు వేసుకుని ఉన్నాము. దీన్ని అందరు తప్పుగా అర్థం చేసుకున్నారని దీనిపై ప్రియాంక మోహన్ వివరణ ఇచ్చింది.


# కేజీఎఫ్, కాంతార రికార్డులు బద్దలవుతాయి


పుష్ప.2పై డిస్ట్రిబ్యూటర్ వ్యాఖ్యలపై కన్నడీలు ఫైర్ 'పుష్ప 2' చిత్రం విడుదల గురించి ఇటీవల హైదరాబాద్‌లో నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్స్‌తో కలిసి ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వేదికపై కన్నడ డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కన్నడనాట వివాదానికి గురి చేసింది. 'పుష్ప 2 చిత్రాన్ని కేజీఎఫ్, కాంతార రికార్డులు బద్దలయ్యే స్థాయిలో విడుదల చేస్తామని, మాగ్జిమం షోలను ప్లాన్ చేస్తామని వెల్లడించారు. అయితే ఇప్పుడు ఆ మాటే కన్నడిగులకు మండేలా చేసినట్లయింది. తమ రెండు బ్లాక్ బస్టర్ సినిమాలను దాటుతామని చెప్పడంతో కన్నడ సినీ అభిమానులు సోషల్ మీడియాలో అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇతర సినిమాల ఆధిపత్యం మీద అక్కడి నిర్మాతలు కొందరు చాలాకాలంగా గుర్రుగా ఉన్నారు. తెలుగు చిత్రాలైన బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, సలార్ టైంలో వాటికి ఎక్కువ స్క్రీన్లు ఇచ్చి తమకు అన్యాయం చేస్తున్నారంటూ విమర్శలు కూడా చేశారు. అలాగే ఎప్పటి నుంచో డబ్బింగ్ సినిమాల విడుదలను అడ్డుకుంటు వస్తున్నారు. ఇతర భాషా చిత్రాలను కట్టడి చేయాలనే డిమాండ్ అక్కడ కొంత కాలంగా ఉంది. కన్నడ సీనియర్ హీరో రాజ్ కుమార్ ఉన్న కాలంలోనే ఇతర భాషా సినిమాల విడుదలను ఆపేసిన పరిస్థితి. అయితే కొన్నేళ్ల క్రితమే ఆ రూల్స్‌ను తీసేశారు. అప్పటి నుంచి అక్కడ ఏ సినిమా విడుదలైనా కన్నడ వెర్షన్ కంటే ఇప్పటికీ తెలుగు, తమిళం ఒరిజినల్ వెర్షన్లే ఎక్కువ ప్రదర్శనలు జరుగుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో తాజాగా పుష్ప 2 కన్నడ డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అగ్గి రాజేసినట్లయింది. నిజానికి డిసెంబర్ మొదటివారంలో పుష్ప 2 మినహా చెప్పుకొదగ్గ కన్నడ సినిమాలేవీ రిలీజ్ లేవు. కానీ కన్నట నాట వారి భాషకు సంబంధించి అక్కడి ప్రజలు పలు సంఘాలు చాలా పర్టిక్యూలర్‌గా ఉంటున్నాయి. కర్ణాటకలో ఉండే వారు కచ్చితంగా కన్నడ మాట్లాడాల్సిందేనంటూ ఇటీవలే కొన్ని వార్నింగ్‌లు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'పుష్ప 2' విడుదలపై కన్నడ సినిమాలను మించి చేస్తాం అనడం మరో రచ్చకు దారి తీశాయి. కన్నడిగుల కోపం పుష్ప-2పై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో మరి. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రపంచ వ్యాప్తంగా 11,500 స్క్రీన్స్‌లో పుష్ప2

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'పుష్ప: ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదల రోజే ఈ సినిమా రికార్డులు సృష్టించనుంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 11,500 స్క్రీన్స్ లో విడుదల చేయనున్నారు. తాజాగా ఈ విషయానికన మేకర్స్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఆరు భాషల్లో 11,500 స్క్రీన్స్ లో దీన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు భారీగా ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ఇండియాలో 6,500.. ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్ లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటివరకు ఏ ఇండియన్ సినిమా ఈ స్థాయిలో విడుదల కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమాగా 'పుష్ప2' రికార్డు సృష్టించనుండడం ఖాయమేనని అంటున్నారు. ఈ చిత్రం కలెక్షన్లలోనూ సరికొత్త రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. దీంతో ఫ్యాన్ ఆనందంలో మునిగి తేలుతున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్నా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఈ సినిమాను నవీన్ ఎర్నేని, రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.







# హాలీవుడ్ హీరోలకన్నా ధీటుగా మహేష్ బాబు

రూ.1500 కోట్ల భారీ బడ్జెట్‌తో సినిమా దర్శక ధీరుడు రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబును హీరోగా పెట్టి పాన్ వరల్డ్ సినిమా తీయబోతున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై డాక్టర్ కె.ఎల్.నారాయణ, ఎస్.గోపాల్ రెడ్డి దీన్ని రూ.1500 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హాలీవుడ్ సినిమాలను తలదన్నే రీతిలో రాజమౌళి ఈ సినిమాను తీయనున్నట్లు చెబుతున్నారు. అందుకే మహేష్ బాబును హాలీవుడ్ హీరోలకన్నా ధీటుగా తయారుచేస్తున్నారు. దీనిపై ఇప్పటికే మహేష్ బాబు శిక్షణ తీసుకున్నాడు. ప్రస్తుతం రాజమౌళి ఏఐ నేర్చుకుంటున్నారు. తాను నేర్చుకుంటున్న విషయాలను తన టీంతో పంచుకుంటున్నారు. ఆ రెండు సినిమాలు బాగా నచ్చాయి ఏ దర్శకుడికైనా ఒక హీరోకు సంబంధించిన సినిమాల్లో అన్నీ నచ్చాలనే నిబంధన లేదు. కొన్ని సినిమాలు కచ్చితంగా నచ్చుతాయి. అలా రాజమౌళికి మహేష్ బాబు సినిమాల్లో బాగా నచ్చినవి రెండు ఉన్నాయి. అవి ఒక్కడు, పోకిరి. ఈ రెండు సినిమాల్లో మహేష్ బాబు తనను తాను కొత్తగా చూపించుకున్నారని, ఈ సినిమాల్లో కొత్తగా కనిపించాడని ఓ ఇంటర్వ్యూలో రాజమౌళి చెప్పారు. వీటిల్లో సరికొత్త మహేష్ బాబును చూశానని, ఏ పాత్రనైనా అవలీలగా పోషింగల సత్తా మహేష్ బాబుకు ఉందని ఆయన కొనియాడారు. "650 రోజుల నుంచి ఒకే థియేటర్‌లో ఆడుతున్న జూనియర్ ఎన్టీఆర్ సినిమా" సంక్రాంతికి ప్రెస్ మీట్ మహేష్ బాబు అభిమానులు రాజమౌళి ఎటువంటి అప్ డేట్ ఇవ్వడంలేదంటూ విసుగ్గా ఉంటున్నారు. అయితే సంక్రాంతికి ప్రెస్ మీట్ పెట్టి సినిమాకు సంబంధించిన వివరాలు తెలియజేసే అవకాశం ఉందంటున్నారు. ఆఫ్రికన్ అడవుల్లో సినిమా తీయనున్నారని, ఫారెస్ట్ అడ్వెంచర్ గా సినిమా రూపుదిద్దుకోబోతోందని, ఇంతవరకు హాలీవుడ్ లో కూడా రానివిధంగా ఈ సినిమాను రాజమౌళి పట్టాలెక్కించబోతున్నారని తెలుస్తోంది. ఈ సినిమా విజయం సాధిస్తే మహేష్ బాబు హాలీవుడ్ హీరో అయినట్లేనని, ఇంగ్లిషు సినిమాలే చేస్తారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ సినిమా తర్వాత మహేష్ బాబు ఎటువంటి నిర్ణయం తీసుకుంటాడా? అనేదే అత్యంత ఉత్కంఠగా సినీ పరిశ్రమలోను, అభిమానుల్లో నెలకొంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com